# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 06.03.2025

24 క్యారెట్లు 87,778.00 | కిలో వెండి 1,07,457.00 | 33 ℃ | సంపుటి:3 | సంచిక:135

www.vishalabharati.com


## 1971 జనాభా లెక్కలతోనే డీలిమిటేషన్ చేపట్టాలి

- లేదంటే 30 ఏళ్లు వాయిదా వేయాలి
- తమిళనాడు అఖిలపక్ష సమావేశం ఏకగ్రీవ తీర్మానం
- దక్షిణాది ఎంపీలతో జేఏసీ ఏర్పాటు చేయాలన్న స్టాలిన్
- దేశాన్ని 'హిందియా'గా మార్చే కుట్ర: కమల్‌హాసన్



విశాలభారతి, నేషనల్ బ్యూరో:

జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను మరో 30 ఏళ్ల వరకూ వాయిదా వేయాలని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని కోరుతూ తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. చెన్నైలోని సచివాలయ

..మిగతా 4 లో

## కాంగ్రెస్‌లో.. రెడ్లు vs బీసీలు

### చిచ్చు రేపిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

### పార్టీలో రెడ్లపై క్రమశిక్షణా చర్యలేవి..?

"కాంగ్రెస్ పార్టీలో బీసీలు వర్సెస్ రెడ్లు అన్న విధంగా పరిస్థితి తయారైంది. ఇటీవల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై బీసీ సంఘాల నేతలతో పాటు, పార్టీలోని బీసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పార్టీలో రెడ్ల ఆధిపత్యంపై మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు ఆయన పలు మీడియా ఛానళ్లకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో జరుగుతున్న పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్లపై క్రమశిక్షణా చర్యలు ఉండవని, ఇతర నేతలపైనే ఉంటాయని ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. రెడ్లపై చర్యలు తీసుకోవాలంటే చాలా ధైర్యంగా ఉండాలన్నారు. క్రమశిక్షణా సంఘం అధ్యక్షుడే పార్టీ రూల్స్ పాటించడం లేదని ఫైర్ అయ్యారు.

- బీసీలపైనే ఎందుకు చర్యలు
- క్రమశిక్షణా సంఘం అధ్యక్షుడే రూల్స్ పాటించట్లేదు
- సొంత పార్టీ ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నాడు
- మరి ఆయనపై క్రమశిక్షణా చర్యలుండవా..?
- బీసీ నాయకుల మీటింగ్‌కు బీసీలను పిలవరా..?
- మల్లన్న లేవనెత్తిన అంశాలపై సీఎం సమాధానం చెప్పాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ సంచలన వ్యాఖ్యలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై క్రమ శిక్షణా సంఘం చైర్మన్ చిన్నారెడ్డి బహిరంగంగా ఆరోపణలు చేశాడన్నారు. క్రమశిక్షణా సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. బీసీ నాయకుల మీటింగ్‌కు బీసీ నాయకులను పిలవరా? అని ప్రశ్నించారు. బీసీ మీటింగ్‌కు జానారెడ్డి, కేశవరావును ఎందుకు పిలిచారన్నారు. ఇటీవల కాంగ్రెస్ ట్విట్టర్ హ్యాండిల్ లో పెట్టిన పోల్ లో ఫామ్ హౌజ్ పాలనే కావాలంటూ మెజార్టీ ఓట్లు వచ్చిన విషయంపై సైతం మరో ఇంటర్వ్యూలో స్పందించారు మధుయాష్కీ. కాంగ్రెస్ ఐటీ సెల్ హెడ్ ఒక వెధవ..

..మిగతా 2 లో

### రేవంత్ సీఎం కావడానికి పునాది వేసింది నేనే..

- కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో రేవంత్
- లోపాయికారీగా బీజేపీకి సపోర్ట్ చేస్తున్నారు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణం ఆయనే
- ప్రభుత్వం చేసిన కులగణన తప్పు
- అందుకే ప్రతులను తగలబెట్టా
- రేపటి నుంచి బీసీ వాదాన్ని గ్రామ గ్రామానికి తీసుకుపోతా
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు

2 లో

## తెలంగాణలో కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్

- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- ఎమ్మెల్సీ తీర్పు కాంగ్రెస్‌కు రంజాన్ గిఫ్ట్
- స్థానిక ఎన్నికల్లోనూ విజయం మాదే
- దమ్ముంటే వెంటనే ఎన్నికలు జరపాలి
- ఆరు గ్యారెంటీల అమలులో సర్కారు విఫలం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందని, రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డికి గద్దె దిగే సమయం

..మిగతా 2 లో



## బీజేపీకే పట్టం

- కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం
- 5,106 ఓట్ల ఆధిక్యంతో గెలుపు
- రెండో ప్రాధాన్య ఓట్లతో తేలిన ఫలితం
- సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన కాంగ్రెస్
- గట్టి పోటీ ఇచ్చిన బీఎస్పీ అభ్యర్థి

3 లో



## ఎమ్మెల్సీ అభ్యర్థులపై కసరత్తు

- సీఎం ఇంట్లో కాంగ్రెస్ ముఖ్యనేతల భేటీ
- హాజరైన ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్
- మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికే అవకాశం
- ఢిల్లీలో జరిగే భేటీలో ఖరారయ్యే ఛాన్స్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదుగురు ఎమ్మెల్సీల ఎన్నికకు నామినేషన్ గడువు సమీపిస్తుండటంతో అభ్యర్థుల ఎంపికపై అధికార కాంగ్రెస్ దృష్టి సారించింది. ఆశావహుల జాబితాను పరిశీలించడంతో పాటు సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తోంది. పోటీ తీవ్రస్థాయిలో ఉండటంతో అభ్యర్థుల ఖరారు పార్టీకి సవాల్‌గా మారింది. బుధవారం ముఖ్యమంత్రి

..మిగతా 2 లో



## నకిరేకల్ ఎమ్మెల్యేకు న్యూడ్ వీడియో కాల్

- స్క్రీన్ రికార్డింగ్ చేసిన సైబర్ నేరగాళ్లు
- డబ్బులు ఇవ్వాలని డిమాండ్
- పోలీసుల ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

2 లో



## కేసీఆర్ కొత్త వ్యూహం

- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలపై కసరత్తు
- రెండు స్థానాలకు పోటీ చేసేందుకు ప్లాన్
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెంచే యోచన
- పరిశీలనలో దాసోజు శ్రవణ్, సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్లు


విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. త్వరలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 202526 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. ఈ సమయంలోనే.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు అటు సీఎం రేవంత్.. ఇటు కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. నాలుగు స్థానాలు కాంగ్రెస్ మిత్రపక్షాలకు దక్కే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు ఒక సీటు

..మిగతా 3 లో

## జూలై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర

- ఈ ఏడాది 38 రోజుల పాటు కొనసాగుతుంది
- ఆగస్టు 9న శ్రావణ పూర్ణిమ రోజు ముగింపు
- మీడియాకు వెల్లడించిన ఆలయ బోర్డు



3 లో



## భారత్ వర్సెస్ న్యూజిలాండ్

- ఆదివారం ఫైనల్ పోరు
- సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ విజయం

విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో:

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో టీమిండియా ప్రత్యర్థి ఎవరనే విషయం తెలిసి పోయింది. ఈ టోర్నీలో అద్భుతంగా ఆడుతూ

..మిగతా 3 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం, 06.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# కాంగ్రెస్‌లో.. రెడ్లు vs బీసీలు

తరువాయి భాగం

అతనికి దిమాక్ లేదంటూ సంచలన కామెంట్స్ చేశారు. మల్లన్న లేవనెత్తిన అంశాల సంగతేంటి..? కులగణనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లేవెనత్తిన అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ డిమాండ్ చేశారు. కులగణనపై రాహుల్ గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారని, ఆయన కీలక ఆదేశాలతోనే ఈ సర్వే జరిగిందని తెలిపారు. కానీ రాష్ట్రంలోని కొందరు నాయకులు కావాలనే ఈ సర్వేను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. అధిష్ఠానానికి తప్పుడు లెక్కలు అందించారని ఆయన అన్నారు. పార్టీలో అందరూ సమానమేనని, హద్దు మీరితే ఎవరైనా సరే చర్యలు తీసుకోవడం సహజమేనని అన్నారు. పార్టీ గీత దాటితే చర్యలు తప్పవని, కానీ అధిష్ఠానం అందరినీ ఒకేలా చూడాలని సూచించారు. తీన్మార్ మల్లన్న హద్దులు దాటారని, అది ఆయన అహంకారానికి నిదర్శనమని మధుయాష్కీ అన్నారు. రేవంత్ రెడ్డి, మల్లన్న స్నేహితులని, వారిరువురు కలిసి డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.

# తెలంగాణలో కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్

తరువాయి భాగం

వచ్చిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఘన విజయం సాధించారు. లాస్ట్ మినిట్ వరకు నరాలు తెగే ఉత్కంఠ నడుమ జరిగిన కౌంటింగ్‌లో రెండో ప్రాధాన్యత ఓట్లతో అంజిరెడ్డి గెలుపు కైవసం చేసుకున్నారు. బీజేపీ అభ్యర్థి విజయం సాధించడంతో కరీంనగర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాషాయ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ విజయోత్స వేడుకల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటూ బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ భారీ విజయాలు సాధిస్తోందని బండి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉద్యోగాల భర్తీ విషయంలోనూ కాంగ్రెస్ మాట తప్పిందని.. రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలను హస్తం పార్టీ విస్మరించిందని ఫైర్ అయ్యారు. బీజేపీ విజయానికి కృషి అందరికి ఈ సందర్భంగా బండి సంజయ్ ధన్యవాదాలు తెలిపారు. ఇక, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నేతలు ఎన్నికల్లో ఓడిన ప్రతిసారి ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్నారు. మరీ బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల్లోనూ బీజేపీ విజయం సాధించింది.. ఇప్పుడేమంటారు..? అని ప్రశ్నించారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ చేతులు కలిపి ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీని ఓడించాలని కుట్ర చేశాయని.. గ్రాడ్యుయేట్లు రెండు పార్టీల కుట్రలను భగ్నం చేశారని అన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని.. పొరుగు రాష్ట్రం ఏపీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చింది. ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అదే మాదిరిగా తెలంగాణలో కూడా బీజేపీని గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు అని చెప్పారు. హిందూ సమాజమంతా కాంగ్రెస్‌కు ఇచ్చిన రంజాన్ గిఫ్ట్ ఈ తీర్పు అని పేర్కొన్నారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థులపై కసరత్తు

తరువాయి భాగం

రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌లు సమావేశమై ప్రాథమికంగా చర్చించారు. ఎంపికపై ఈ నెల 7న రాత్రి లేదా 8న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం సహా ముఖ్యులంతా సమావేశమై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఎమ్మెల్యేల కోటా నుంచి ఐదు ఎమ్మెల్సీల ఎన్నికకు ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడు కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్‌ఎస్‌కు వస్తాయి. ఐదో స్థానం కోసం ఎంఐఎంతోపాటు మరి కొన్ని ఓట్లు అవసరమవుతాయి. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు ఓట్లు వేస్తే కాంగ్రెస్‌కు నాలుగో సీటు లభించే అవకాశమున్నా, సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో ఈ ఎమ్మెల్యేలు ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలని ఇప్పటికే సీపీఐ కోరింది. సీపీఐ అగ్ర నాయకత్వం కూడా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మాట్లాడినట్లు తెలిసింది. ఒకవేళ సీపీఐకి ఇస్తే ఆ పార్టీ తరఫున ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి బలహీనవర్గాలకు చెందిన అభ్యర్థిని నిలిపే అవకాశముందని తెలుస్తోంది. ఒక మహిళకు కూడా అవకాశం ఇవ్వాలనే డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి శారద, సరిత, పారిజాత, విజయ తదితరులు టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. గతంలో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి గెలిచి ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేయని జీవన్‌రెడ్డి తనకు ఎమ్మెల్యేల కోటాలో అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. మాజీ ఎంపీ మధుయాస్కీగౌడ్ దిల్లీ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తన సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని శాసనమండలికి పంపాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మరోవైపు గత శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిన వారికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వబోరని సమాచారం. మైనార్టీల నుంచి ఒకరికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్న ఆలోచన కూడా ఉందని, ఇందులో భాగంగా ఆ వర్గం నుంచి ఒకరికి ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చే అవకాశం లేకపోలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బుధవారం జరిగిన సమావేశంలో ప్రాథమికంగానే చర్చ జరిగిందని, దిల్లీలో జరిగే భేటీలో సీట్లు ఖరారవుతాయని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# నకిరేకల్ ఎమ్మెల్యేకు న్యూడ్ వీడియో కాల్

- స్క్రీన్ రికార్డింగ్ చేసిన సైబర్ నేరగాళ్లు
- డబ్బులు ఇవ్వాలని డిమాండ్
- పోలీసుల ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

నల్గొండ జిల్లా నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు సైబర్ నేరగాళ్ల నుంచి నగ్న వీడియో కాల్ వచ్చింది. నగ్న వీడియో కాల్‌ను సైబర్ నేరగాళ్లు స్క్రీన్ రికార్డింగ్ చేశారు. స్క్రీన్ రికార్డు చేసిన వీడియోను ఎమ్మెల్యే వీరేశం నంబర్‌కు సైబర్ నేరగాళ్లు పంపారు. డబ్బులు ఇవ్వకుంటే సోషల్ మీడియాలో వీడియో పెడతామంటూ బెదిరించారు. వాట్సాప్ ద్వారా ఎమ్మెల్యేకు బెదిరింపు సందేశాన్ని సైబర్ నేరగాళ్లు పంపారు. ఈ నగ్న వీడియో కాల్ బెదిరింపులపై పోలీసులకు ఎమ్మెల్యే వేముల వీరేశం ఫిర్యాదు చేశారు. పోలీసుల సలహాతో సైబర్ నేరగాళ్ల నంబర్‌ను ఎమ్మెల్యే బ్లాక్ చేశారు. సైబర్ ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. ఆ నంబర్ మధ్యప్రదేశ్ నుంచి వచ్చినట్లు సీఐ తెలిపినట్లు, అది సైబర్ నేరగాళ్ల పన్నాగమని తెలిపారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ఎమ్మెల్యే**

వీడియో కాల్స్ చేసి డబ్బులు డిమాండ్ చేశారు. నేను పోలీసులకు ఎందుకు రిపోర్టు చేశానంటే, రాష్ట్రంలో ఉండే ఏ వ్యక్తికైనా ఇలాంటి ఫోన్లు వచ్చేటప్పుడు అప్రమత్తమై, రిప్లై ఇవ్వకండి. మీరు మాట్లాడితే వారు మిమ్మల్ని ట్రాప్ చేసి, వీడియో రికార్డింగ్ చేసి మీ వద్ద నుంచి డబ్బులు అడుగుతారు. అందుకే అలాంటి ఫోన్ కాల్స్ రాగానే మీరు పోలీసులను ఆశ్రయిస్తే మంచిది. రాత్రి ఫోన్ కాల్, మెసేజ్ వచ్చింది. వెంటనే ఆ నంబర్‌ను సీఐకి పంపాను. ఆ కాల్ మధ్యప్రదేశ్ నుంచి వచ్చింది. సైబర్ నేరగాళ్లు చేశారని తెలిపారు.

# దర్జాగా .. రోడ్డు కబ్జా..!!

- ఆర్ఎన్ఎస్ లో కోట్ల విలువైన రోడ్డుకు రెక్కలు..!
- కమిషనర్ గారూ.. గిదేంది మేడం..?
- ప్రజా ఆస్తులు పరాధీనమైనా డోంట్ కేర్..
- కబ్జాపై టీపీఎస్ పాత్రపై పలు అనుమానాలు...!!
- బోడుప్పల్ లో బల్దియా ఆస్తులకు పాతర....
- పరిరక్షించాలని పలువురి డిమాండ్....


విశాల భారతి-బోడుప్పల్:



నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా చట్టపరమైన చర్యలు తీసుకొంటాం.. లేఅవుట్లలో పార్కులు, ఇతర అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, రోడ్లు పరిరక్షించి అన్యాక్రాంతం కాకుండా కాపాడుతాం.. పార్కులు అభివృద్ధి పరచి ఆహ్లాదాన్ని అందిస్తాం.. ఇతర స్థలాలను సామూహిక అవసరాల కోసం ఉపయోగపడేలా తీర్చిదిద్దుతాం.. ఇవి బోడుప్పల్ కమిషనర్ కబ్జాలపర్వంపై చేసిన వ్యాఖ్యలు.. అయితే కమిషనర్ మాటలు ఇట్లుంటే అందుకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాలు,రోడ్లు పరాధీనమవుతూనే ఉన్నాయి.. కట్టడాలు కొనసాగుతూనే ఉన్నాయి.. ఏకంగా రోడ్లను అమాంతం మింగేస్తున్నారు కొంతమంది కబ్జా దారులు. వీరి చర్యలతో ప్రస్తుతం అసలు అక్కడ రోడ్డు ఉందంటే ఎవరూ నమ్మలేరంటే ఆశ్చర్యం కాదు. ఇది ఎక్కడో మారుమూల కాదు. మహా నగరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బోడుప్పల్ కార్పొరేషన్ ఆర్ఎన్ఎస్ కాలనీలో ఉన్న రోడ్డు మాయమైంది. కోట్ల విలువైన ఈ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయని ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు ,మున్సిపల్ కమీషనర్ గప్పున్న ఉంటున్నరూ ఎందుకని గక్కడోళ్లు గుసగుసలాడుతున్నారు.మరి గీ మతలబేందో సమాధానం చెప్పాలి.



రోజు రోజుకూ నగరం విస్తరిస్తోంది. అంతటా భవనాలు పుట్టుకొచ్చి చెట్టూ చేమా కనిపించకుండా పోయి కాంక్రీట్ జంగిల్ మారుతోంది. అయితే అక్కడక్కడా మిగిలి జనానికి కాస్త ఊపిరినిస్తోన్న కాలనీల్లోని ప్రజా ప్రయోజానాలకు ఉపయోగించే స్థలాలు,రోడ్లపై కబ్జాకోరులు కన్ను పడి మాయమవుతున్నాయి.రోడ్డు పక్కన ఉన్నవాళ్లు ఎవరైనా అడుగో.. అరడుగో ఆక్రమిస్తుంటారు.మొట్లో, ప్రహరీనో కట్టుకుంటుంటారు.కానీ ఏకంగా రోడ్డు కబ్జా చేసి బహుళ అంతస్థుల భవనం నిర్మించారు. వివరాల్లోకి వెళితే..బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నంబర్ 46 పార్ట్,49పార్ట్,50పార్ట్ ఆర్ఎన్ఎస్ కాలనీలోని విజన్ కాలేజి యజమాని అదే అదునుగా లేఅవుట్ మార్చి కాలేజి ప్రక్కనే ఉన్న రోడ్డును ఆక్రమించి బహుళ అంతస్థుల నిర్మాణం చేశాడు.దీనిపై మున్సిపల్ కార్యాలయంలో నిర్మాణం జరుగుతుండగానే ఫిర్యాదు అందిన రోడ్డు ఆక్రమణలను తొలగించాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. బల్దియా ఆస్తులన్నింటినీ పకడ్బందీగా పరిరక్షిస్తామంటూ చేసిన వ్యాఖ్యలు ఆర్భాటపు ప్రకటనల వరకేనా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.అధికారం మారిన ఈవిధంగా ఉంటే భవిష్యత్తులో ఈ ప్రాంతంలోఖాళీ స్థలాలు, రోడ్లు కనబడతాయా.. అనే సందేహం పలువురు వ్యక్తం చేస్తున్నారు. నివాసితులు చిన్నపాటి కార్యం చేయాలన్నా స్థలాలు లేకుండా ఉంటే ఎట్లా ఉంటుందనేది పలువురిని తొలుస్తున్న ప్రశ్న. అసలు స్విస్ట్ ఏమిటంటే.... లేఅవుట్ మార్చిన యజమాని గతంలో చేసిన ప్రక్క స్థల పత్రాలలో రోడ్డని ఇతరులకు రిజిస్ట్రేషన్ నిజం బయటపడింది.అందుకే కబ్జాపై ప్రాంత పరిశీలన చేసిన టీపీఎస్ పాత్రపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..? ఇకనైనా కబ్జాచేసిన భవనాన్ని కూల్చివేసి రోడ్డు ను కాపాడాలని ప్రజలు కోరుచున్నారు.



**రోడ్డును కాపాడాలి:**

కార్పొరేషన్‌లో పాత లేఅవుటు మార్చి పార్కులను, రోడ్లు కబ్జా చేసి సదరు ప్లాట్లకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అమ్మకాలు చేస్తున్నారు.కబ్జాలపై కమీషనర్ స్పందించి ఆర్ఎన్ఎస్ కాలనీలోని రోడ్డును అక్రమించి కట్టిన నిర్మాణంను కూల్చివేసి కబ్జా నుండి రోడ్డును రక్షించాలి.

ముదిగొండ సురేష్, సామాజిక కార్యకర్త

**రోడ్డును రక్షించి,కబ్జాదారులపై చర్యలు తీసుకుంటాం:**

లేఅవుట్లలో పార్కులు,ఇతర అవసరాల కోసం కేటాయించిన స్థలాలు,రోడ్లు పరిరక్షించి అన్యాక్రాంతం కాకుండా కాపాడుతాం..నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా చట్టపరమైన చర్యలు తీసుకొంటాం..

ఏ శైలజా, మున్సిపల్ కమిషనర్ బోడుప్పల్

**రోడ్డు కబ్జాపై పలు అనుమానాలు......**

కార్పొరేషన్ రోడ్డుని కబ్జా చేస్తే అధికారులు పట్టించుకోకపోవడం విస్మయానికి గురిచేస్తుంది.ఎవరూ ఫిర్యాదు చేయకున్నా రోడ్డు ఆక్రమణలను తొలగించాల్సిన అధికారులు ఫిర్యాదు చేసిన వెంటనే స్థల పరిశీలన చేసిన టీపీఎస్ కబ్జాదారులకు కొమ్ముకాస్తుందని, వారి పాత్రపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..?.

# రేవంత్ సీఎం కావడానికి పునాది వేసింది నేనే..

- కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో రేవంత్
- లోపాయికారీగా బీజేపీకి సపోర్ట్ చేస్తున్నారు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణం ఆయనే
- ప్రభుత్వం చేసిన కులగణన తప్పు
- అందుకే ప్రతులను తగలబెట్టా
- రేపటి నుంచి బీసీ వాదాన్ని గ్రామ గ్రామానికి తీసుకుపోతా
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్.. సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన ఆరోపణలకు తెరతీశారు. కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడంపై బుధవారం ఆయన హైదరాబాద్ సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో స్పందించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సీటులో కూర్చోవడానికి పునాది తానేనని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీని ఖతం చేస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి బీజేపీకి సపోర్ట్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. అందుకే పలు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి.. బీజేపీ గెలిచేలా చేశారని అన్నారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి రేవంత్ రెడ్డే కారణం అని ఆరోపించారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి గట్టిగా ప్రచారం చేస్తే.. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యేవారే కాదని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు.

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీజేపీ పార్టీకి మద్దతుగా నిలుస్తూ.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం సొంత జిల్లాలోని మహబూబ్‌నగర్, ఆయన సిట్టింగ్ సీటు అయిన మల్కాజ్‌గిరి నియోజకవర్గాల్లో కావాలనే కాంగ్రెస్ పార్టీని ఆయన ఓడించారని పేర్కొన్నారు. ఒకవేళ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో రేవంత్ రెడ్డి బలంగా ప్రచారం చేసి ఉంటే.. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాకపోయేదని తీన్మార్ మల్లన్న వెల్లడించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రేవంత్ రెడ్డి పాలనపై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకొచ్చిందో రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. దానికి కారణం రేవంత్ రెడ్డి నిర్ణయాలే కారణం అని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి విధానాల వల్ల తెలంగాణ ప్రజలు విసిగిపోతున్నారని తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు.

ఇక ప్రస్తుతం వెలువడుతున్న టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఓటమికి రేవంత్ రెడ్డే కారణమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఈ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు. ఒక పనిచేస్తే తరతరాలు మన పేరు గుర్తుండాలని పేర్కొన్న తీన్మార్ మల్లన్న.. రేవంత్ రెడ్డి పని చేస్తే తోటి మంత్రులే ఆయన పేరు మర్చిపోతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి విలన్ కాబట్టే విలన్ అని అంటున్నారని తెలిపారు.

**ప్రభుత్వం చేసిన కులగణన తప్పు..**

"ప్రభుత్వం చేసిన కులగణన తప్పు... అందుకే నివేదిక ప్రతులను తగలబెట్టా. ఇక్కడ ప్రభుత్వ తప్పును ఎత్తి చూపాను తప్ప పార్టీని తిట్టలేదు' అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే ఉంది. కులగణనలో తప్పు లేదని చెబుతున్నవారు ముందుకొస్తే.. ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధం. సర్వే మీరు తల ఎత్తుకునేలా ఉండాలని, రాహుల్‌గాంధీ గర్వంగా చెప్పుకొనేలా ఉండాలని సీఎంను కోరాం. నిజంగా సర్వే చేయాలనుకుంటే ప్రారంభం రోజే పండగలా చేయాలి. కాంగ్రెస్ నాయకులంతా మొదటి రోజు పాల్గొని ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. కానీ ముఖ్యమంత్రే తూతూమంత్రంగా సర్వేలో పాల్గొన్నారు. రాహుల్‌గాంధీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామనడంతోనే కాంగ్రెస్‌లో చేరా. పార్టీ అధికారంలోకి రావడంలో నా రెక్కల కష్టం ఉంది. బీసీ నేతలు కష్టపడితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు నాలాంటి వాళ్లు పక్కన ఉండొద్దని సీఎం కోరుకుంటున్నారు. సర్వే తప్పని నేను చెప్పింది అబద్ధమైతే.. రీసర్వే ఎందుకు చేయించారు? ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కులగణనను తప్పుగా చూపారు. రేపటి నుంచి గ్రామ గ్రామాన బీసీ వాదాన్ని తీసుకుపోతాం.. బీసీ మేధావులతో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం'' అని వివరించారు. సమావేశంలో బీసీ జేఏసీ కన్వీనర్లు సంగెం సూర్యారావు, వట్టే జానయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
06.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# జూలై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

ఏటా లక్షలాది మంది భక్తులు పాల్గొనే అమర్‌నాథ్ యాత్ర 2025లో జూలై 3న ప్రారంభమవుతుందని 'శ్రీ అమర్‌నాథ్ జీ పుణ్యక్షేత్ర బోర్డ్' (ఎస్ఏఎస్‌బీ) తెలిపింది. ఈ ఏడాది యాత్ర 38 రోజులపాటు సాగుతుందని, ఆగస్టు 9న శ్రావణ పూర్ణిమ రోజున ముగుస్తుందని బోర్డు అధికారులు మీడియాకు తెలిపారు. మంగళవారం జమ్మూకశ్మీర్ ఎల్జీ మనోజ్ సిన్హా ఆధ్వర్యంలో జరిగిన 48వ ఎస్ఏఎస్‌బీ బోర్డు సమావేశంలో యాత్ర షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు చెప్పారు. 'ఈ ఏడాది కూడా రెండు మార్గాల్లో యాత్ర ఏకకాలంలో మొదలవుతుంది. అనంత్‌నాగ్‌లోని పహల్గామ్ మార్గం, గండేర్‌బల్‌లోని బాల్టల్ దారిలో మొదలయ్యే యాత్ర ఆగస్టు 9తో ముగుస్తుంది' అని బోర్డు అధికార ప్రతినిధి తెలిపారు. అమర్ నాథ్ యాత్ర తేదీలు ఖరారు కావడంతో, అధికారులు ఇప్పుడు తీర్థయాత్రకు సజావుగా ఏర్పాట్లు చేయడంపై దృష్టి సారించారు. అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ రాబోయే నెలల్లో ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం సౌకర్యాలు ఉంటాయని వెల్లడించారు. కాగా.. యాత్రకు భారీగా భక్తులు పోటెత్తనున్నారు. దీంతో, భద్రత, వైద్యసేవలు సహా లాజిస్టికల్ ఏర్పాట్లకు అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు. యాత్రకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయినందున భక్తులు అధికారిక మార్గదర్శకాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కేసీఆర్ కొత్త వ్యూహం

**తరువాయి భాగం**

దక్కనుంది. దీంతో.. కేసీఆర్ కొత్త వ్యూహం అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ నుంచి ఇద్దరు అభ్యర్థులను బరిలో నిలిపే అవకాశం పైన చర్చ చేస్తున్నట్లు సమాచారం.

అసెంబ్లీలో బీఆర్ఎస్ కు 39 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉంది. తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. వీరి పైన అనర్హత వేటు వేయాల ని కోరుతూ బీఆర్ఎస్ కోర్టుకు వెళ్లింది. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసులో నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22 లోగా నోటీసుల పైన సమాధానం ఇవ్వాలని సూచించింది. ఇదే సమయంలో కేసీఆర్ కొత్త స్కెచ్ సిద్దం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒత్తిడి పెంచే విధంగా రెండు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేసేందుకు సిద్దం అవుతున్నట్లు గులాబీ పార్టీ నేతల సమాచారం. సుప్రీంలో వీరి కేసు కీలక దశకు చేరిన సమయంలో కేసీఆర్ నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది.

**పరిశీలనలో పలువురి పేర్లు..**

కేసీఆర్ ఒక్క సీటుకే పోటీ చేయాలని నిర్ణయిస్తే.. ఇప్పటికే పార్టీ అభ్యర్థి పైన నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టం అవుతోంది. ప్రధానంగా దాసోజు శ్రావణ్ కు ఖాయంగా కనిపిస్తోంది. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో గవర్నర్ కోటాలో శ్రావణ్ కు ఎమ్మెల్సీ సీటు పైన నిర్ణయం తీసుకున్నారు. ఆ తరువాత న్యాయ పరమైన అంశాలతో అవకాశం దక్కలేదు. ఇప్పుడు బీసీకే సీటు ఇవ్వాలని గులాబీ బాస్ నిర్ణయించారు. దీంతో.. శ్రావణ్ తో పాటుగా జోగు రామన్న, బిక్షమయ్య గౌడ్ సైతం సీటు ఆశిస్తున్నారు. ప్రస్తుతం పదవీ కాలం ముగియనున్న సత్యవతి రాథోడ్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్సీ వర్గం నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్, రసమయి బాల కిషన్ పేర్లు చర్చకు వచ్చాయి. దీంతో, పోటీ .. అభ్యర్థుల పై కేసీఆర్ నిర్ణయం రాజకీయంగా ఉత్కంఠ పెంచుతోంది.

# కొందరు బీసీ నేతలు బీఆర్ఎస్, బీజేపీ గొంతుకలయ్యారు

- **కార్యకర్తల శ్రమతోనే కాంగ్రెస్‌కు అధికారం**
- **బీఆర్ఎస్ చేయలేదని మేము చేశాం**
- **అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా**
- **రాహుల్‌తో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదు**
- **ఎమ్మెల్సీ తీన్మార్‌మల్లన్నపై మంత్రి సీతక్క ఆగ్రహం**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సీఎం రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్లన్న వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లన్నకు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు.

**బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు: వంశీ చంద్ రెడ్డి**

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు.

**గాలి మాటలొద్దు: జానారెడ్డి**

తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి స్పందించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని చెప్పారు. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని అన్నారు. తనను ఎవరూ తిట్టిన తాను పట్టించుకోనని చెప్పారు. తీన్మార్ మల్లన్న సమావేశంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరం. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం ఆడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. తమ నాయకులు తనను విమర్శిస్తే ఖండిస్తాలేరన్నారు. అలాగని సమర్థించడం లేదని చెప్పారు.

**మల్లన్న అంశంతో నాకు సంబంధం లేదు: వీహెచ్**

తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని అన్నారు. ఇవాళ (బుధవారం)గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ తనను ఏమి అడగలేదని చెప్పారు.


# భారత్ వర్సెస్ న్యూజిలాండ్

వస్తున్న న్యూజి లాండ్.. భారత్ జట్టుతో ఫైనల్ లో తలపడనుంది. మంగళవారం (మార్చి 4) జరిగిన తొలి సెమీ ఫైనల్లో భారత్ 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించగా.. బుధవారం (మార్చి 5) జరిగిన రెండో సెమీస్ లో న్యూజిలాండ్ 110 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. ఈ రెండు జట్లు దుబాయ్ వేదికగా ఆదివారం (మార్చి 9) జరగబోయే ఫైనల్లో టైటిల్ కోసం తలపడనున్నాయి. భారత్, న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో కెన్యాలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో ఇండియాపై న్యూజిలాండ్ పై నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. ఇక 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లోనూ భారత్ పై కివీస్ దే పై చేయి. ఈ మ్యాచ్ లో భారత్ ను న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ రెండు ఫైనల్స్ లో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవటానికి భారత్ సిద్ధమైంది.

# మాంగ్ సమాజ్ పాలిటా శాపంగా మారిన వర్గీకరణ

తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల జాబితాలో పేర్కొనబడిన (59) కులాల్లో మాంగ్ (Mang) కులం ఒకటి (Sl.No. 42). మాతృ భాష 'మరాఠీ'. గౌరవంగా ఒకరికొకరు శరణాత్ అని సంభోధించుకుంటారు. మాంగ్ సమాజ్ ప్రజలు ప్రధానంగా రాజస్థాన్ నుంచి కర్ణాటక వరకు, ఒడిస్సా నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు దేశంలోని పదకొండు రాష్ట్రాలలో నివసిస్తున్నారు. తెలంగాణాలో నివసించే వారిలో దాదాపు 90% మంది కాయకష్టం చేసే నిరుపేదలు.

ఇప్పటికి RDO కార్యాలయం నుంచి కులం సర్టిఫికెట్ తీసుకోవడానికి మాంగ్ కులస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మాంగ్ కులం ప్రజలు నిరక్షరాస్యత, పేదరికం కారణంగా RDO కార్యాలయం నుంచి కులం సర్టిఫికెట్ పొందడంలో ఎదురయ్యే ఇబ్బందులను భరించలేక, తహశీల్దార్ (MRO) కార్యాలయం నుంచి కులం సర్టిఫికెట్ సులభంగా పొందడానికి అవకాశం ఉన్న కులం పేర్లతో కులం పత్రం పొంది, దానినే కొనసాగిస్తూ ఉన్నారు. ఇటీవల జరిగిన కుల గణనలో కూడా అదే పునరావృతం అయ్యింది. ఈ విధంగా తప్పుగా కుల పత్రం తీసుకున్న వారు భవిష్యత్తులో ఇబ్బందులకు గురయ్యే ఆవకాశం ఉంది. ఈ సమస్యను పరిష్కరిస్తూనే, మాంగ్ కుల పత్రం తహశీల్దార్ కార్యాలయం ద్వారా జారీ చేయాలనే ప్రతిపాదనపై తగు సమాచారాన్ని పంపవల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లను కోరింది. విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో వెనుకబడిన ప్రజలను, మహాత్మా జ్యోతిబాపూలే యొక్క గురువు, ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు 'లహుజి సాళ్వే' , మాతా సావిత్రిబాయి యొక్క మొదటి ఉత్తమ విద్యార్థి 'ముక్తా సాళ్వే' మరియు సాహిత్య సామ్రాట్ డా. 'అన్నాభావ్ సాఠే' మొదలగు మహనీయుల జయంతి ఉత్సవాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ, షెడ్యూల్డ్ కులాల్లో ప్రత్యేక వర్గాల ఉప వర్గీకరణ జరిగి, రిజర్వేషన్స్ ఫలాల్లో అందరితో పాటు మాంగ్ కులానికి కూడా తగు అవకాశాలు లభించి, అభివృద్ధి పథంలో రావడానికి అవకాశం ఉంటుందని ఏంతో ఆశతో ఏదురుచూశాము. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల్లోని ప్రత్యేక వర్గాల ఉప వర్గీకరణ పై ఏర్పాటుచేసిన ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదికను ఆమోదం తెలిపి, మాంగ్ కులంను, అత్యంత వెనుకబడిన కులముగా గుర్తించి గ్రూప్1లో



చేర్చడం జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలో హిందూ, సిక్కు మరియు బౌద్ధ మతమును కలిపి మాంగ్ సమాజ్ ప్రజల మొత్తం జనాభా 13,365 గా నమోదైంది. కానీ నిజానికి జనాభా లక్ష పైచిలుకు ఉంటుంది. కులం పత్రం వేరే కులం పేరుతొ తీసుకోవడం వలన జనాభా లెక్కలో నిజమైన కులం పేరును నమోదు చేయబడలేదు. ప్రస్తుతం కమిషన్ వారు తెలంగాణ రాష్ట్రంకు సంబంధించి మాంగ్ కులం జనాభా 13,260 గా చూపెట్టారు.

గతంలో (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో) జరిగిన ఎస్సి వర్గీకరణలో, మాంగ్ కులంను గ్రూప్ B లో ఉంచడం వలన, కొంత మందికి ఉద్యోగాలు లభించాయి. అంతే కాకుండా మాంగ్ మరియు మాదిగ కులాలకు సారూప్య లక్షణాలు కూడా ఉన్నాయి. ప్రజలు సహవాసాలు కూడా దగ్గరగా ఉంటాయి.

ప్రతి సంవత్సరం లాగే, ఈసారి కూడా 'మాదిగ గ్లోబల్ డే2024' పేరుతొ తేదీ:14.12.2024 రోజున (హోటల్ దస్పల్ల, జూబిలీహిల్స్) హైదరాబాద్లో మాదిగ, మాంగ్ మరియు చమార్ కులాల గ్లోబల్ ఇంటెలెక్టుల్ ఫోరమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఆ సమావేశానికి దేశం నలుమూలల నుంచి మాంగ్ సమాజ్ ప్రజలు హాజరయ్యారు. దానికి ముఖ్య అతిథి రూపంలో మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు కూడా హాజరయ్యారు. ప్రస్తుత ఎస్సి వర్గీకరణలో ఆ మూడు కులాల్లో, మాదిగ మరియు చమార్ కులంను ఒకటే గ్రూప్ క్రిందికి (గ్రూప్2) చేర్చబడగా, మాంగ్ కులాన్ని మాత్రం వేరే గ్రూప్ కిందికి అనగా గ్రూప్1 కిందికి చేర్చారు.ఈ చర్య మాంగ్ కులం ప్రజలలో తీవ్ర ఆందోళనకు, మనోవేదనకు కారణమయ్యింది.

అంతేకాకుండా కులం పత్రం పొందుటలో ఉన్న ఇబ్బందుల దృష్ట్యా, రాష్ట్రంలో నివసించే మాంగ్ ప్రజలలో అత్యధికమంది అనగా ఆదిలాబాద్ జిల్లాలో 50%, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్ మరియు జగిత్యాల్ జిల్లాలో 100% మరియు హైదరాబాద్ మహానగరం పరిధిలోని హైదరాబాద్, రంగా రెడ్డి మరియు మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో దాదాపు 95% మంది మాంగ్ ప్రజలు తహశీల్దార్ కార్యాలయం నుంచి 'మాదిగ' కులం పేరుతొ కులం పత్రాలు తీసుకున్నారు. అందులో విద్యార్థులు, ఉద్యోగులు కూడా ఉన్నారు.

కావున ప్రస్తుతం జరుగుతున్న ఎస్సి ఉప వర్గీకరణలో, మాంగ్ కులాన్ని గ్రూప్ 1 లో ఉంచడం, ఏ మాత్రం ప్రయోజనం కాదు, అది శాపముగా మారి, మాంగ్ కులానికి అత్యధికంగా నష్టంను కల్గించి, మాంగ్ కులం రెండు గ్రూపులుగా (category1 and category 2) విభజనకు గురి కావడమో లేదా తెలంగాణాలో తన అస్థిత్వాన్ని కోల్పోవడమో జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం తెలంగాణాలో నివసించే వారిలో దాదాపు 80% మంది మాంగ్ సమాజ్ ప్రజలు 'మాదిగ కులం' (Sl.No.31) పేరుతొ కులపత్రాలు తీసుకున్నారు. 9% రిజర్వేషన్ మూలంగా లభించే అధిక అవకాశాలు, ప్రయోజనాలు పొందడం కోసం వారు గ్రూప్ 2 లోనే కొనసాగితే, ఒకవేళ గ్రూప్ 1 లో ఉంచబడిన మిగిలిన 20% మంది మాంగ్ ప్రజలు, 1% రిజర్వేషన్ వలన సరైన అవకాశాలు పొందలేక మరింత వెనుకబాటుతనానికి గురయ్యి, తెలంగాణాలో తమ అస్థిత్వం ను కోల్పోయే ప్రమాదంలో ఉన్నారు.

ఏక సభ్య కమిషన్ వారికీ మాంగ్ కులాన్ని ఎస్సి ఉపవర్గీకరణలో క్యాటగిరి1 కిందికి చేర్చడాన్ని అభ్యంతరం తెలుపుతూ, మరొకసారి పునఃపరిశీలనచేసి, గతంలో మాదిరిగా ఇప్పుడు కూడా మాంగ్ కులాన్ని మాదిగ కులం ఉన్న గ్రూప్2 లోకి మార్చి సరైనవిధంగా సామాజిక న్యాయం చేయవలసిందిగా కోరడం జరిగింది. త్వరలో ప్రభుత్వం వర్గీకరణకు చట్టబద్దత కల్పించు ప్రక్రియలో భాగంగా, ఎస్సి ఉప వర్గీకరణ తెలంగాణలో నివసించే మాంగ్ సమాజానికీ శాపంగా మారకుండా వరంగా లభించేటట్లు, తగు న్యాయం చేయవల్సిన భాద్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది.



గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్
రాష్ట్ర అధ్యక్షులు
మాంగ్ సమాజ్ తెలంగాణ
8106549807

# బీజేపీకే పట్టం

- **కరీంనగర్ గ్రాడ్యుయేట్‌ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం**
- **5,106 ఓట్ల ఆధిక్యంతో గెలుపు**
- **రెండో ప్రాధాన్య ఓట్లతో తేలిన ఫలితం**
- **సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన కాంగ్రెస్**
- **గట్టి పోటీ ఇచ్చిన బీఎస్పీ అభ్యర్థి**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఉత్కంఠ భరితంగా సాగిన కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ విజయం సాధించింది. ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఆ పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో జయకేతనం ఎగురవేశారు. రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలింది. ఇక్కడ కాంగ్రెస్ తన సిటింగ్ సీటును కోల్పోయింది. ఇప్పటికే ఈ నెల 3న వెలువడిన ఫలితాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు. దీంతో ఉత్తర తెలంగాణలో కీలకమైన రెండు ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ తన ఖాతాలో వేసుకున్నట్లైంది. కరీంనగర్‌లోని అంబేడ్కర్ ఇండోర్ మైదానంలో లెక్కింపు జరిగింది. సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ప్రక్రియ బుధవారం రాత్రి 9 గంటలకు ముగిసింది. ఈ స్థానంలో మొత్తం 56 మంది బరిలో నిలిచారు.

మొదటి ప్రాధాన్య ఓట్ల సాధనలో బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య హోరాహోరీ పోరు నడిచింది. మూడో స్థానంలో నిలిచిన బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గట్టిపోటీనిచ్చారు. రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు అనంతరం బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 98,637 ఓట్లు సాధించగా, నరేందర్‌రెడ్డి 93,531 ఓట్లు పొందారు. మొత్తం 3,55,159 మంది ఓటర్లుండగా గత నెల 27న జరిగిన పోలింగ్‌లో 2,52,029 మంది ఓటేశారు. లెక్కింపు సమయంలో 28,686 ఓట్లు చెల్లలేదు. మిగిలిన 2,23,343 ఓట్ల నుంచి గెలుపు కోటాను 1,11,672గా అధికారులు నిర్ణయించారు. మొత్తం 11 రౌండ్లలో లెక్కింపు కొనసాగగా తొలి రౌండ్ నుంచి బీజేపీ అభ్యర్థి ఆధిక్యం ప్రదర్శించారు. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది రౌండ్లలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి కొంత ఆధిక్యం పొందినా మిగతా రౌండ్లలో అంజిరెడ్డి దూసుకెళ్లారు. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు ముగిసే సమయానికి 75,675 ఓట్లతో బీజేపీ మొదటి స్థానంలో ఉండగా 70,565 ఓట్లతో కాంగ్రెస్, 60,419 ఓట్లతో బీఎస్పీ రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. గెలుపు కోటాను చేరాలంటే రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించాల్సి వచ్చింది. బుధవారం ఉదయం 10 గంటల నుంచి వీటి లెక్కింపు ప్రారంభించి రాత్రి 9 గంటలకు పూర్తి చేశారు. తక్కువ ఓట్లు పొందిన అభ్యర్థి నుంచి ఎలిమినేషన్ చేపట్టారు. ఇలా 53 మందిని ఎలిమినేట్ చేశారు. మూడోస్థానంలో ఉన్న బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ వరకు వారు సాధించిన ఓట్లలో రెండో ప్రాధాన్య ఓట్లను గణించారు. ప్రసన్న హరికృష్ణకు వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్య ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి ఒకింత పైచేయి సాధించినా మొత్తంగా బీజేపీ అభ్యర్థి 5,106 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. దీంతో బీజేపీ అభ్యర్థి గెలుపు ఖరారైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి ప్రకటించి ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు విజయోత్సవాలు



నిర్వహించారు.

**కన్నీరు పెట్టిన కాంగ్రెస్ అభ్యర్థి**

ఫలితాల్లో చేదు అనుభవంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి లెక్కింపు కేంద్రం నుంచి కంటతడి పెడుతూ బయటకు వెళ్లిపోయారు. బీఎస్పీ అభ్యర్థి ఎలిమినేషన్ అనంతరం ఆయన రిటర్నింగ్ అధికారితో మాట్లాడుతూ ఓట్ల పరంగా అతి సమీపంలో ఉన్నానని.. మూడో ప్రాధాన్య ఓట్లను లెక్కించాలని కోరారు. నిబంధనల ప్రకారం ద్వితీయ స్థానంలో ఉన్న వారిని ఎలిమినేట్ చేసి ఆ ఓట్లను లెక్కిస్తామని.. అందులో నిర్ణీత కోటా ఓట్లు రాకుంటే ఎన్నికల సంఘం ఆదేశాలకనుగుణంగా నడుచుకుంటామని అధికారిణి సమాధానమిచ్చారు. దీంతో ఓటమి ఖాయమని భావించిన నరేందర్‌రెడ్డి కంటతడి పెట్టుకుని బయటకు వచ్చేశారు.

vishalabharathi Telugu Daily

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

గురువారం,
06.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## 1971 జనాభా లెక్కలతోనే డీలిమిటేషన్ చేపట్టాలి

తరువాయి భాగం: ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఈ సమావేశానికి బీజేపీ, తమిళ మానిల కాంగ్రెస్, నామ్ తమిళర్‌కట్చి, అమ్మామక్కల్ మున్నేట్ర కళగం తప్ప ఎన్నికల సంఘం గుర్తింపు కలిగిన 56 రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఫెడరల్ రాజ్యాంగ విధానానికి, తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్య హక్కులకు పెనుముప్పు కలిగించేలా నియోజకవర్గాల పునర్విభజన జరపాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఈ అఖిలపక్ష సమావేశం ముక్తకంఠంతో తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్టాలిన్ ప్రకటించారు. కుటుంబ నియంత్రణ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాల ప్రాతినిధ్య హక్కులను హరించేలా పునర్విభజన ఉండకూడదన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఏ రకమైన ఆందోళనలు, ఉద్యమాలు నిర్వహించాలన్న విషయమై నిర్ణయం తీసుకునేందుకు, ఈ సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసేందుకు దక్షిణాది రాష్ట్రాల ఎంపీలతో ఒక ఉమ్మడి కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశం తీర్మానించింది. న్ని రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేందుకు వీలుగా 1971 నాటి జనాభా లెక్కల ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని 2000లో అప్పటి ప్రధాని వాజ్‌పేయి హామీ ఇచ్చినట్టుగానే, ప్రస్తుత ప్రధాని మోదీ కూడా 2026 నుంచి మరో 30 ఏళ్ల దాకా 1971 జనాభా ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని పార్లమెంటులో హామీ ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది.



## విద్యార్థులు ఆందోళనలకు గురికాకుండా ప్రశాంతతో ఎగ్జామ్స్ రాయాలి

**ఆమనగల్లు,విశాలభారతి:**

ఆమనగల్లు పట్టణంలో మానస గార్డెన్ లో టీఎస్ఎస్ఒ రాష్ట్ర కోఆర్డినేటర్ కర్రె సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎస్ సి టాలెంట్ టెస్ట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ పాండు,సీనియర్ జర్నలిస్ట్ శ్రీదేవి,సంఘ సేవకులు పాపిశెట్టి రాము హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఆందోళనలకు గురికాకుండా ప్రశాంతతో ఎగ్జామ్స్ రాయాలని, నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు పునాదులని కష్టపడి చదివి ఉన్నంత లక్ష్యాలు వైపు ముందుకు వెళ్లాలని శ్రీదేవి తెలిపారు. విద్యార్థులు మంచిగా చదివి తమ తల్లిదండ్రులలో మంచి పేరును ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు.టాలెంట్ టెస్ట్ రాసిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తాము చదువుతున్న పాఠశాలకి,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి పరీక్ష సమయంలో ఎల్లవేళలా మీ అందరికీ అందుబాటులో ఉంటానని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆమనగల్లు రాజు, టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీ నివాస్, సెన్సార్ బోర్డు సభ్యుడు చంద్రశేఖర్, తెలంగాణ యూనియన్ ఫిలిం డాన్సర్ ప్రభుశంకర్, ఆమనగల్లు జెఏసి కన్వీనర్ అవ్వారి శివలింగం, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాజీ గౌడ్, అధ్యాపకులు శర్మ, మహమూద్, శ్రీశైలం, మీసాల చిక్కి, శివ, సాయి, ధనుష్, శివరాజ్ పాల్గొన్నారు.






# గోదావరి కలప అక్రమ రవాణ

- నిద్రమత్తులో ఫారెస్ట్ శాఖ..
- అటవీ నుంచి కలప పోతున్న పట్టించుకోనిఅధికారులు.
- గోదావరి కేంద్రంగా పెద్ద ఎత్తున అక్రమ కలప సరఫరా.
- ఆ తర్వాత మేల్కొని ఫైన్ లతో వేధింపులట
- అటవీ శాఖ అధికారుల తీరు ఇదేమిటంటూ విమర్శలు.
- ఉన్నతశాఖ అధికారులు దృష్టి సారిస్తే అనేక నిజాలు వెలుగులోకి.

**విశాలభారతి, పినపాక:**

అడవిని కంటికి రెప్పలా కాపాడవలసిన పలువురు అధికారులే నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ ఉండడంతో అడవులోని పలు వృక్షాలను నరికి పలు కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న నేపథ్యంలో తమకేమీ పట్టనట్లుగా మొద్దు నిద్రలో సంబంధిత స్థానిక ఫారెస్ట్ అధికారులు ఉన్నారని చెప్పక తప్పదు.ఇదే విషయాన్ని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.ఏడూళ్ళ బయ్యారం అటవవీ శాఖ ఆ రేంజ్ పరిధిలోని ప్రాంతాల నుండి ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల ద్వారా పెద్ద ఎత్తున అడవిలోని వృక్షాలను ఆ గొడ్డలి వేటితో నేలకు ఒరిగిన అనంతరం వాటిని ఒక వద్దకు చేర్చి గోదావరి ప్రాంతంలో వ్యాపారాలు చేస్తున్నటువంటి వారికి పరు మార్గాల ద్వారా చేరవేసే వ్యవహారం కొద్ది రోజులుగా కొనసాగుతుందని చెప్పాలి.

**అటవీ అధికారుల తీరు... వింత పోకడ...**

నిరంతరం పర్యవేక్షణలో ఉండి అటవీ నుండి ఎటువంటి సంపద అక్రమంగా తరలిపోతున్న వాటిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాల్సింది పోయి అక్రమార్కులతో బేర సారాలు చేస్తూ ఫైన్ వేస్తామంటూ అధికారులు వాళ్ళు చుట్టూ తిరగడం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొని ఉంది. ఈతంగమంతా చూస్తుంటే పలు అనుమానాలకు దారితీసే పరిస్థితి నెలకొని ఉంది. ఇదే విషయమై సంబంధిత అటవీ రేంజ్ అధికారిని వివరములు కోరేందుకు ప్రయత్నించిగా అందుబాటులో లేరు.

**ఫైన్లతో బేరసారాలు...అట**

అడవి నుంచి అక్రమంగా తరలివచ్చిన అడవి సంపదను సంబంధిత అటవి రేంజ్ కార్యాలయానికి తరలించి వారిపై కేసులు నమోదు చేయాల్సింది పోయి వారితో బేరసారాలు కొనసాగిస్తూ ఫైన్లు వేసే పరిక్రియను కొనసాగిస్తున్నారని విశ్వసనీయ సమాచారం.ఈ తతంగం వెనుక ఓ అధికారి హస్తం ఉన్నట్లు సమాచారం.



## సర్ సి.వి రామన్ హైస్కూల్‌లో స్పోర్ట్స్ డే వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

**విశాలభారతి భీమదేవరపల్లి /హుస్నాబాద్ :**

పట్టణంలోని సర్ సి.వి రామన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు స్కూల్ ప్రిన్సిపల్ కాయిత నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులలో శారీరక ఎదుగుదలకు ఆటలు, మానసిక ఆనందానికి సాంస్కృతిక కార్యక్రమాలు తోడ్పడతాయన్నారు. మరో అతిథి హుస్నాబాద్ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య మాట్లాడుతూ, సి.వి.రామన్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చాలా అదృష్టవంతులని, గొప్ప శాస్త్రవేత్త నోబెల్ గ్రహీత అయిన సి.వి రామన్ పేరు మీద నడుస్తున్న ఈ పాఠశాల మిగతా పాఠశాలలతో పోల్చినప్పుడు అన్ని రంగాలలో విద్యార్థులు ముందుంటారని అన్నారు.

## ఆదర్శ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**సైదాపూర్ ,విశాలభారతి:**



సైదాపూర్ మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బండారి సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా మంచి మార్కులు సాధించాలన్నారు.అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కుమార్, ఉపాధ్యాయులు సదానందం, రజినీకాంత్,ఆనంద్,కిష్టయ్య,కిరణ్ రామ్ నారాయణ, శ్రీనివాస్,మహేందర్,మనోజ్,విజయ్ ఉపాధ్యాయునిలు సునీత,స్వప్న,శిరీష,పావని పాల్గొన్నారు.




## విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- మంచి భవిష్యత్తుకై పట్టుదలతో కృషి చేయాలి.
- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

**సూర్యాపేట,విశాలభారతి:**

జిల్లా పోలీస్ కార్యాలయం నందు సువెన్ ఫార్మా కంపెనీ ట్రస్ట్, అక్షర ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన పేద విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవడం మంచి విషయం అని అన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని లక్ష్యంతో కష్టపడి చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్ననాని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి అలవాట్లతో లక్ష్యం వైపు పట్టుదలతో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సువిన్ ఫార్మా వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, హెచ్ ఆర్ మేనేజర్ వెంకటరమణ, మేనేజర్ సైదులు అక్షర ఫౌండేషన్ రామ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## హెల్త్‌కేర్, డెంటల్ రంగ అభివృద్ధి దిశగా కీలక ముందడుగు

- మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్

**సికింద్రాబాద్,విశాలభారతి:**

ప్రధాన మంత్రి జనౌషధి కేంద్రం ఆధ్వర్యంలో ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ లో జన్ ఔషధీ దివస్ (డే 5) సందర్భంగా అవగాహన సెమినార్ నిర్వహించారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కన్వీనర్గొపు రమణ రెడ్డి, మాజీ సైనికుల విభాగం, ప్రధానమంత్రి భారతీయ జన్ ఔషధీ కేంద్రాల నిర్వహకులు నిర్వహించిన కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని అనేక విషయాలు జన ఔషధీ గురించి డెంటల్ స్టూడెంట్స్ కి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి జనరిక్ మందులు రాయండి వారికి డబ్బులు మిగిలే విధంగా సహాయం చేయాలి, భవిష్యత్తులో మీరు డాక్టర్స్ కాబోతున్నారు. మీరు వాడుకునే పరికరాల మీద కూడా ఇంపోర్ట్ సుంకం తగ్గించే విషయంలో కూడా ఆలోచిస్తామని తెలియజేశారు. సౌరభ్ జైస్వాల్ జనౌషధి పథకంపై ప్రేరేపిత ప్రసంగాన్ని అందించి, బీడీస్, ఎండీఎస్ విద్యార్థులకు జనౌషధి స్కీమ్ ద్వారా జనరిక్ మెడిసిన్స్ ఎలా ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తెస్తాయో వివరించారు. మేజర్ జనరల్ ఎన్ శ్రీనివాసరావు, గోపు రమణారెడ్డిలు మాట్లాడుతూ అనేక విషయాలు పార్లమెంటు సభ్యుడితో పలు కీలక అంశాలను ప్రస్తావించారు.



## పంట పొలాలు దిగివచ్చిన నీరు

- బీజేపీ పోరాట ఫలితమే
- రైతులను రాజు చేయడమే బిజెపి లక్ష్యం
- రైతుల తరపున కొట్లాడేది బిజెపి పార్టీనే
- మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్


**విశాలభారతి,ఎల్కతుర్తి :**

మండల కేంద్రానికి చెందిన పలు గ్రామాల్లో కాలువల్లో నీరు రాకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయి.దీంతో మండల బీజేపీ నేతలు గ్రామాల్లో సర్వే నిర్వహించారు. త్వరితగతిన పంట పొలాలకు నీళ్లను విడుదల రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం పంట నీళ్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి గెలుపు తథ్యమని పేర్కొన్నారు.రైతుల హక్కులకై కొట్లాడి,వారి యొక్క ఆపదలు తీర్చడానికి పనిచేసే పార్టీ బిజెపినేనని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బిజెపి కార్యకర్తలు సీనియర్ నాయకులు బాధిత రైతులకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

## హై ఆల్టిట్యూడ్ మెడల్ కి ఎన్నిక అయిన కరీంనగర్ సైనికుడు



విశాల భారతికరీంనగర్ : ఆర్మీలో వేల మంది సైనికులు దేశ సరిహద్దుల్లో వివిధ ప్రదేశాల్లో పని చేస్తుంటారు.అలా పనిచేసే ప్రదేశాల్లో అత్యంత క్లిష్టమైన ఏరియా హిమాలయాలు. రక్తం గడ్డ కట్టుకుని పోయే మైనస్ డిగ్రీ ల చలిలో డ్యూటి చేయడమంటే ప్రాణాలతో చెలగాటమే అలాంటి హిమాలయాల్లో 9000 అడుగుల పైన ఎత్తులో డ్యూటి చేయడమంటే ఎలా ఉంటుందో ఊహించు కుంటేనే రోమాలు నిక్కబొ డుచుకుంటాయి.అలాంటి సాహసోపేతమైన విధులు నిర్వహించిన సరిహద్దు దళాల సైనికులకు ఇచ్చేదే హై ఆల్టిట్యూడ్ మెడల్.1986 నుండి ఈ అవార్డు ప్రధానం చేయడం ఆనవాయితీగా ఉంది. తెలంగాణ నుండి కరీం నగర్ నివాసి ఆడేపు వెంకట రమణ ఈ మెడల్ కి అర్హత సాధించారు. కరీంనగర్ పట్టణం జమ్మికుంటలో నివాసముండే ఆడేపు రాజయ్య,అన్నపూర్ణ ల కుమారుడు ఆడేపు వెంకట రమణ .చిన్నతనం నుండి కష్ట పడి చదువుకుని సైన్యంలో చేరాలనే ఉత్సాహంతో ఇంటర్ మీడియాట్ విద్య ముగియగానే ఆర్మీ సెలక్షన్ లో ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ పోర్స్ లో సైనికుడిగా విధుల్లో చేరారు.ఎంతో అంకిత భావంతో, దేశ భక్తి తో విధులు నిర్వహిస్తూ హవాల్దర్ ఎదిగారు.ప్రస్తుతం ఇండో చైనా సరిహద్దుల్లో గడ్డ కట్టే చలిలో 9000 వేల పైన అడుగుల ఎత్తులో విధులు నిర్వహించి హై ఆల్టిట్యూడ్ మెడల్ కు అర్హత సాధించారు.ఆగస్టు 15 నా ఢిల్లీ లో రాష్ట్రపతి చేతుల మీదగా ఈ అవార్డును అందుకోనున్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ,మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**పాలకీడు, విశాలభారతి:**
మండల కేంద్రంలో ఉన్నటువంటి మౌనిక న్యూ మాంటిస్సోరి పాఠశాలలో బుధవారం రోజున స్వపరిపాలన దినోత్సవ సందర్భంగా విద్యార్థి, విద్యార్థులు ఒకరోజు పాటు ప్రధానోపాధ్యాయులు గా ప్రణయ్ తేజ్ , ఎంఈఓగా శ్రీశాంత్, డీఈవోగా వర్షిని, కలెక్టర్ గా ఐశ్వర్య, జాయింట్ కలెక్టర్ గా గౌతం, డిప్యూటీ డీఈవోగా స్రవంతి, ఎడ్యుకేషన్ మినిస్టర్ గా చరణ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగాపాత్ర నిర్వహించి విద్యార్థులు తన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆదిమల్ల గోపి, ఉపాధ్యాయులు శైలజ ప్రతాప్, నారాయణమ్మ,శ్రీలత, వనిత, శిరీష, సౌజన్య, మమత, మరియు విద్యార్థిని విద్యార్థులు, నాన్ టీచింగ్ పాల్గొన్నారు.





## మొండి బకాయి దారుల ఆస్తుల జప్తుకు వాహనం ఏర్పాటు

- కమిషనర్ ఏ శైలజ

**బోడుప్పల్,విశాలభారతి:**
బోడుప్పల్ నగరపాలక సంస్థ యందు 202425 ఆర్ధిక సంవత్సరము ఆస్తి పన్ను బకాయిలు వసూలు కొరకు ప్రత్యేక మొబైల్ టీమ్ (జప్తు వాహనం) చేశారు. ఈ సందర్భముగా కమీషనర్ ఎ. శైలజ మాట్లాడుతూ జప్తు వాహన ఏర్పాటు ముఖ్య ఉద్దేశమును వివరించారు. ఆదే విధముగా 100% ఆస్తి పన్ను బకాయిల వసూల్ కొరకు అవసరమైన చర్యలలో భాగముగా కమీషనర్, రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్ ల మొబైల్ టీమ్ దీర్ఘ కాలాముగా బకాయి గల మరియు అధిక మొత్తం బకాయి దారులు ఇంటికి రెడ్ నోటీసు జారీ చేయడం జరుగుతుంది. ఇట్టి రెడ్ నోటీసు జారీ చేసిన వారం (07) రోజులలో చెల్లించని వారి ఇంటికి జప్తు వాహనం ద్వారా వెళ్లుతారని చెల్లించని వారిని మున్సిపల్ చట్టం 2019 యందలి సెక్షన్ 100 (2) మరియు GoMS no:230 తేదీ :11122020 యందలి నిబంధనలు అనుసరించి యజమానుదారుల యొక్క బకాయి కి సరిపడ చారాస్తి జప్తు చేయబడునని మరియు మంచి నీటి కనెక్షన్, డ్రైనేజి కనెక్షన్ తొలగిస్తారని తెలిపారు. యజమానుదారులు ఆస్తి పన్ను సకాలములో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించగలరని కోరారు.



## ప్రియురాలతో ఉన్న భర్తను
## రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న భార్య

**ఎల్బీనగర్ విశాల భారతి :**
పెళ్లై పిల్లలున్నప్పటికీ మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు ఓ ప్రబుద్ధుడు. దీంతో భార్యకు అనుమానం వచ్చి రెడ్ హ్యాడెండ్ గా పట్టుకుంది. ఈ ఘటన ఎల్బ్ నగర్ హయత్ నగర్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే స్పాట్ లో ఆమెకు భర్త ప్రియురాలు దొరకడంతో చితకబాదింది. భార్య వచ్చిందన్న విషయం ముందుగానే తెలుసుకున్న ఆమె భర్త చెప్పులు చేతిలో పట్టుకుని సైలెంట్ గా గోడ దూకి పరారయ్యాడు. ఇందుకు సంబంధించిన దృష్యాలు అక్కడి సీసీ కెమెరాలో రికార్డయ్యాయి.

**ప్రైవేటు టీచర్తో అక్రమ సంబంధం**

ప్రశాంత్, శ్వేత దంపతులుకు పన్నెండేళ్ల క్రితం పెళ్లి కాగా వీరికి ఇద్దరు పిల్లలున్నారు. హైదరాబాద్ ఎల్బీనగర్లో నివాసం ఉంటున్నారు. అయితే శ్వేత తండ్రి చనిపోవటంతో ఆమెకు తండ్రి చేసే ఉద్యోగం కారుణ్య నియామకం ద్వారా వచ్చింది. మంచిగా సంసారం సాగుతుందనుకున్న టైమ్ లో ప్రశాంత్ మనసు వాణి అనే మరో మహిళపై పడింది. ఇళ్లు మరిచి ప్రియురాలితో గడపడం మొదలుపెట్టాడు ప్రశాంత్. భర్త ప్రవర్తనలో మార్పు గమనించిన శ్వేత భర్త కదలికలపై ఫోకస్ పెట్టగా ఓ అమ్మాయితో అక్రమ సంబంధం నడుపుతున్నట్టుగా గమనించింది. అతని ఫాలో కాగా హయత్ నగర్ శివారు లక్ష్మారెడ్డి పాలంలో ఉంటున్న ఓ ప్రైవేటు టీచర్తో ఉంటున్నట్లుగా తెలుసుకుని సడన్ గా ఎంట్రీ ఇచ్చింది. భార్య మాటలు విన్న ప్రశాంత్ అక్కడి నుంచి ఎవరికి తెలియకుండా చెప్పులు చేత్తో పట్టుకొని గోడ దూకి పారిపోయాడు. అయితే స్పాట్ లో దొరికిన వాణిని శ్వేత చితకబాదింది. తన భర్తను ఎందుకు తగులుకున్నావంటూ దాడికి దిగింది.తన తండ్రి మరణిస్తే వచ్చిన డబ్బులు తీసుకుని వ్యాపారం పెడతానని చెప్పి రూ.30 లక్షల నగదు, కారు, స్కూటీ, బంగారాన్ని వాణికి ఇచ్చాడని శ్వేత ఆరోపిస్తుంది. తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది.




## అగ్ని ప్రమాదం జరిగిన
## ఘటన స్థలని పరిశీలన

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్నటువంటి చిరు దుకాణలులో నిన్న రాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరగడం తో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , ఘటనా స్థలాన్ని పరిశీలించి అగ్ని ప్రమాదం గురించి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది, ఈ యొక్క ప్రమాదం లో పొట్ట కూటి కోసం రోడ్డు పక్కనే పండ్లు అమ్ముకునే నాలుగు తోపుడుబండ్లలో ఉన్నటువంటి పండ్లు పూర్తిగా కాలిపోవడంతో పాటు, పక్కనే ఉన్నటువంటి దుప్పట్ల షాప్ కూడా పూర్తిగా కాలిపోవడం జరిగిందని స్థానికులు కార్పొరేటర్ కి తెలిపారు. ఈ యొక్క పరిశీలనలో బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ,స్థానికులు పారంద అంజయ్య , పారంద సుభాష్ , బీజేపీ నాయకులు నర్సింహా , పారంద సాయి స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## బీసీ కులగణనతో.. ముదిరాజ్ లకు పెరగనున్న రాజకీయ అవకాశాలు

- కాంగ్రెస్ ప్రభుత్వం వలనే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు
- ముదిరాజులమంతా కాంగ్రెస్ కు రుణపడి ఉంటాం
- త్వరలో లక్షలాది మంది బీసీలతో భారీ కృతజ్ఞత సభ
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- శంషాబాద్ లో ముదిరాజ్ కృతజ్ఞత సభ


**పటాన్ చెరు,విశాలభారతి**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ బీసీ కులగణనతో ముదిరాజులకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం తొండుపల్లి శంషాబాద్ పరిధిలోని ఎంఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముదిరాజ్ కృతజ్ఞత సభలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలను కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కొనియాడారు. బీసీ కులగణన తో బీసీలలో ముదిరాజ్ లు అగ్రభాగంలో ఉన్నారని తెలిపారు. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజుల ప్రాతినిధ్యం పెరగనుందన్నారు. దీంతో మన జాతి బిడ్డలకు రాజకీయంగా మంచి రోజులు రానున్నాయని సరికొత్త నాయకులు పుట్టుక రావడానికి ఇది సదవకాశమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఈ మహత్తర నిర్ణయం సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ సహాయం తో ఇప్పటికే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా అడుగులు వేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీసీ కులగణనతో మన జాతికి లభించే ప్రాధాన్యాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మనకి సదవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ముదిరాజ్ బిడ్డలంతా కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముదిరాజుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని మాకు రాజకీయ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు.
బీసీ కులగలను చేపట్టి బీసీలకు సామాజిక న్యాయాన్ని అందిస్తున్న కాంగ్రెస్ అధిష్టానానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు త్వరలో లక్షలాదిమంది బీసీలతో కలిసి కృతజ్ఞత సభ ఏర్పాటు చేస్తామని ఆయన వేదిక మీదుగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్, అందే బాబన్న, గుండ్లపల్లి శ్రీనివాస్, మిద్దెల సంతోష్, జగన్మోహన్, వెంకటేశ్, డీఎల్ పాండు, లాలాపేట లల్లు, నీలకంఠ, వెంకటేశ్, తలారి మల్లేష్, మర్రి ప్రభాకర్, ముల కనకయ్య, బలుగారి నర్సింలు, నారాబోయిన శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధా
- అమీన్పూర్ మున్సిపాలిటీ బ్యాంక్ కాలనీలో సమస్యల పరిశీలన

**పటాన్ చెరు,విశాలభారతి**
అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బ్యాంక్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, మాజి కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో బుధవారం ఆమె పర్యటించారు. కాలనీవాసులకు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా అండర్గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్డు సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాట సుధా మాట్లాడుతూ పదవిలో ఉన్న లేకున్నా ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



## రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి

- మేయర్ ని కోరిన కార్పొరేటర్ సుజాత నాయక్

**ఎల్బ్ నగర్,విశాలభారతి:**
హస్తినాపురం డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడుతున్న కాలనీలో రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మిని కోరినట్లు స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. బుధవారం జిహెచ్ఎంసి కార్యాలయంలో మేయర్ విజయలక్ష్మిని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా రోడ్ల నిర్మాణానికి ఇతర పనులకు నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. హస్తినాపూర్ డివిజన్ అభివృద్ధి తన లక్ష్యమని కార్పొరేటర్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలు అన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి సమస్యను తాను తెలుసుకొని అన్నిటికి జిహెచ్ఎంసి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి సానుకూలంగా స్పందించి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని తెలిపినట్లు తెలిపారు.



## రూ.1.02 కోట్ల గంజాయి పట్టివేత

- సెప్టిక్ ట్యాంకర్ లో అక్రమంగా తరలిస్తున్న 205 కేజీల గంజాయిని పట్టుకున్న డిటిఎఫ్ టీమ్
- ఏఓబీ నుంచి మహారాష్ట్రకు గంజాయి రవాణా
- వివరాలు వెల్లడించిన మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జె. హరికిషన్

**పటాన్ చెరు,విశాలభారతి**
సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనంలో గంజాయిని తరలిస్తుండగా సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్ట్ చేయగా పారిపోతున్న ఫైనాన్సర్ ను కామారెడ్డి జిల్లా పిట్లం సమీపంలో ఎస్ఓటీ అధికారులు పట్టుకున్నారు. మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జె.హరికిషన్ వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ 2 వద్ద జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానంతో సెప్టిక్ ట్యాంకర్ క్లీనర్ లో చెకింగ్ చేయగా 205 కిలోల గంజాయి పొట్లాలు బయటపడ్డాయి. ఆంధ్ర, ఒడిశా సరిహద్దు నుంచి మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్న భీం సింగ్, దీపక్ నాగ్ నాథ్ అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించామని చెప్పారు. గంజాయి విలువ సుమారు కోటి రెండు లక్షలు ఉంటుందన్నారు. చాకచక్యంతో పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్న సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ టీంను అభినందించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణెమ్మ, పటాన్ చెరు ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్, సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ దుబ్బాక శంకర్, ఎస్ఐ హన్మంత్, సిబ్బంది అరుణ్ జ్యోతి, రాజేష్, అంజిరెడ్డి, శివ, ఉన్నారు.



## శ్రీ సీతారామచంద్రస్వామి వారి హుండీ లేక్కింపు



**ఇల్లందకుంట, విశాలభారతి:**

అపర భద్రాద్రి శ్రీ సితా రామచంద్ర స్వామి వారి హుండీ లెక్కింపు జరిగింది. ఈ హుండీలెక్కింపు ద్వారా రూ.5,45,847 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా దేవాదాయ పరిశీలకులు పి.సత్యనారాయణ, అలయ ఈవో కే సుధాకర్, అర్చకులు సిబ్బంది శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది.



## మాల అనుబంధ కులాలకు అన్యాయం చేస్తే సహించం

**విశాలభారతి,ఓయూ:**

మాల అనుబంధ కులాలకు అన్యాయం చేస్తే సహించమని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందల భాస్కర్, మాల స్టూడెంట్ జేఏసీ మాదాసు రాహుల్, హంస నామ సైదులు పేర్కొన్నారు. అనైతికంగా జరిగిన ఎస్సీ వర్గీకరణను, అందులో పొందుపరిచిన రోస్టర్ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నేడు జరగబోయే మీటింగ్లో ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం పున పరిశీలన చేసి 1 2 3 గ్రూపులుగా చేసిన వర్గీకరణను మాల, మాల అనుబంద కులాలు,మాదిగ ,మాదిగ అనుబంద కులాలుగా రెండే గ్రూపులుగా విభజించాలని డిమాండ్ చేశారు. అలాగే మాలలకు కేటాయించిన 22వ, రోస్టర్ పాయింట్ ను పునః పరిశీలించి మాలలకు ఏడవ రోస్టర్ పాయింట్ ను కేటాయించాల్సిందిగా కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు మాల రోస్టర్ పాయింట్ కన్నా మూడు రోస్టర్ పాయింట్లు ముందుగా ఉన్నాయి అంటే సామాజిక వెనుకబాటుతనంగా ఆధారం చేసుకొని పొందుపరచిన ఈ రిజర్వేషన్లలో ఆర్థిక పరమైన రిజర్వేషన్లు కల్పించిన ఈడబ్ల్యూఎస్ రోస్టర్ పాయింట్ల కన్న ఎక్కువ ఉండడం సిగ్గు పడాల్సిన అంశం.నేడు కచ్చితంగా ఎస్సీ వర్గీకరణ అంశంపై పునః సమీక్ష చేసి మాల, మాల అనుబంధ కులాలకు నష్టం జరగకుండా సవరణలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని తెలియజేస్తూ లేనిపక్షంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మరియు టీచర్స్ ఎమ్మెల్సీలు జరిగిన పరాభవమే రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో పునరావృతం అవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదాసు రాహుల్ మాల స్టూడెంట్ జేఏసీ, నామ సైదులు హంస ఓయూ ప్రెసిడెంట్, పసరుగొండ కిషోర్, కొప్పుల అర్జున్, సింగి శ్రీకాంత్, ప్రవీణ్ కాంబ్లె, రవి, అంజిబాబు, గణేష్, శివకుమార్ ,లింగమూర్తి పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**గరిడేపల్లి, విశాలభారతి:**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.మహిళా హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ మాట్లాడుతు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు బ్యాంక్ ఖాతా ఎటిఎం కార్డ్ వివరాలు ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కేజీవిబి ఎస్ ఓ. శైలజ మహిళా కానిస్టేబుల్ రఫీయ బేగం, పోలీస్ సిబ్బంది నాగేష్, ప్రశాంత్ గోపీ,రాము,అవినాష్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, నాగార్జున, చారి, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.



## బిషప్ దుర్గం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ కమిటీ సభ్యులు పలువురు పాస్టర్స్ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువా, పూల బొకే తో జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా చార్లెట్ హోం ఆనాధ ఆశ్రమం ఫౌండర్ బ్రదర్ జాటోత్ డేవిడ్ నాయక్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా జలగం జేమ్స్ లు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బిషప్ దుర్గం ప్రభాకర్ సామాజిక సేవా రంగంలో వర్గ, వర్ణ బేధం, కుల, మతం బేధం లేకుండా అందరిని కలుపుకొని పోయే గొప్ప మనసున్నా వ్యక్తి అనీ,నిగర్వి నిడారం బరుడు మృదుస్వభావి మంచి మనసున్న మహారాజు సేవలో గుణవంతుడు దానంలో ధనవంతుడు ప్రతినిత్యం ప్రజా సేవలో నడుస్తున్న ప్రజా సేవకుడు నిత్యం పలు రకాల స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు సేవ చేస్తున్న సేవా తత్పరులని కొనియాడారు. భవిష్యత్ లో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలనీ కోరుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికోసం ప్రత్యేక ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమాలు లో బేతెస్థ మినిస్ట్రీస్ డైరెక్టర్ దుర్గం హెప్సిబా చివ్వేంల మండల పాస్టర్స్ అధ్యక్షులు రెవ గుగులోతు బాలాజీ నాయక్,సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రీస్తోఫర్, పాస్టర్ ధరవత్ శాంసంగ్ నాయక్, మామిడి క్రిస్టోఫర్, బానోత్ సుధాకర్,పాస్టర్ ధరవత్ సాల్మాన్ లింగ నాయక్,రెడ్డి పల్లి ప్రేమ్ సాగర్,పాల్వాయి అజయ్, తుంగతుర్తి ప్రధాన కార్యదర్శి పాస్టర్ బాకీ సుదీర్, చింతలపాటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.






# గీతంలో ఘనంగా ప్రారంభమైన గస్టో

- లాంఛనంగా ప్రారంభించిన ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత షబ్బీర్ అలీ
- ఉత్సాహంగా పాల్గొంటున్న పలు కళాశాలల జట్లు

**పటాన్ చెరు,విశాలభారతి:**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో 'గస్టో2025' పేరిట నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్ విశ్వవిద్యాలయ వార్షిక క్రీడా పోటీలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ నిర్వహిస్తున్న ఈ ఉత్సాహ భరితమైన క్రీడాతత్వం, జట్టు కృషి, పోటీ స్ఫూర్తి గీతం చుట్టుపక్కల ఉన్న ఔత్సాహిక క్రీడాకారులందరినీ ఒకచోటకు చేర్చింది. ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత, భారత ఫుట్ బాల్ జట్టు మాజీ కెప్టెన్ షబ్బీర్ అలీ సాంప్రదాయ జ్యోతి ప్రజ్వలన చేసి, గస్టో2025 క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. తన స్ఫూర్తిదాయకమైన ప్రసంగంలో, షబ్బీర్ అలీ, క్రీడల పట్ల గీతం నిబద్ధతపై ప్రశంసలను కురిపించారు. 'నేను గస్టో గురించి చూసినప్పుడు, క్రీడా పోటీల నిర్వహణ కోసం గీతం పలు కమిటీలను నియమించడం చూసి ఆశ్చర్యపోయాను. ఇన్ని కమిటీలను వేయడం మరెక్కడా చూడలేదు. ఈ పోటీల నిర్వహణ కోసం నిర్వాహకులు తీసుకున్న జాగ్రత్తలు నిజంగా ప్రశంసనీయం. ఈ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు, వారి కుటుంబాలకే కాకుండా, వారు చదివే విద్యా సంస్థలు, దేశానికి కూడా అవార్డులు తెస్తారని నేను విశ్వసిస్తున్నాను' అని వ్యాఖ్యానించారు. క్రీడలలో తన ప్రయాణం తన జీవితాన్ని తీర్చిదిద్దిందని చెప్పిన అలీ, ఆయా పోటీలలో పాల్గొనే వారందరూ తమ ఉత్తమమైన ప్రతిభను ప్రదర్శించాలని ప్రోత్సహించారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పోటీతత్వాలను కొనసాగిస్తూ, గొప్ప విజయాలను అందుకోవాలని షబ్బీర్ అలీ అభిలషించారు. కాగా, ముఖ్య అతిథి షబ్బీర్ అలీని గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణ రావు చౌదరి తదితరులు దుశ్శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు.

షబ్బీర్ అలీ వంటి విశిష్ట అతిథి గస్టో ప్రారంభోత్సవంలో పాల్గొనడం ముదావహమని డీవీవీఎస్ఆర్ వర్మ అన్నారు. మండుతున్న ఎండను కూడా లెక్క చేయకుండా పోటీలలో గెలుపొందాలనే స్ఫూర్తితో గత కొంత కాలంగా క్రీడా మైదానంలో సాధన చేస్తున్న క్రీడాకారులను ఆయన అభినందిస్తూ, వారు భవిష్యత్తు ఛాంపియన్లుగా విజయం సాధించాలని ఆకాంక్షించారు. గస్టోలో భాగంగా, క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, చెస్, పవర్ లిఫ్టింగ్, బాస్కెట్ బాల్ వంటి ఉత్తేజకరమైన క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనేందుకు సిద్ధార్థ, ఎంజీఐటీ, ఎంఎల్ఆర్డీ, భవన్స్, లయోలా అకాడమీ, మహీంద్రా, నిక్ మర్, కేఎల్ యూ, వీఎన్ఆర్ వీజేఐఈటీ, గీతం వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకుని, ఆయా పోటీలలో తమ ప్రతిభను పరీక్షించుకుంటున్నారు. తొలుత, విద్యార్థిని శ్రావ్య ఆలపించిన గణేష వందనం; శరణ్య, మంజూష, తరుణి, గాయత్రి, మాన్వితల మంత్ర ముగ్ధులను చేసే శాస్త్రీయ నృత్యంతో గస్టో ప్రారంభోత్సవ కార్యక్రమం ఆరంభమైంది. ఉత్సాహం, స్నేహభావం, అవిశ్రాంత దృఢ సంకల్పంతో యువ అథ్లెట్లు తమ ఐక్యత, నైపుణ్యాలను ఆయా క్రీడా పోటీలలో ప్రదర్శిస్తున్నారు. శుక్రవారం వరకు ఈ టోర్నమెంట్ కొనసాగనున్నది.



## యాదవ రాజ్యాధికార సాధన సమితి సూరజ్ మండల్ వినతిపత్రం

- బేరి రామచంద్ర యాదవ్
- భవిష్యత్తు కార్యక్రమలకు ముందుండి నడిపించండి
- "డా" సూరజ్ మండల్ యాదవ్ కి వినతిపత్రం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

యాదవ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో రేపటి భవిష్యత్తు కార్యక్రమాలకు ముందుండి నడిపించాలని, మీయొక్క సలహాలు, మాకు అందించాలని యాదవ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో డా" సూరజ్ మండల్ యాదవ్ కి వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వట్టే జానయ్య యాదవ్ , యాదవ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర గౌరవ సలహాదారులు బేరి రామచంద్ర యాదవ్,యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ , దాసరి నగేష్ యాదవ్ , కేశ బోయిన మల్లయ్య యాదవ్ , సాయన్న ముదిరాజ్ పాల్గొన్నారు.

## సోమప్ప సోమేశ్వర దేవాలయం హుండీ లెక్కింపు

**నేరేడుచర్ల విశాలభారతి:**

బృగుమాలిక సోమేశ్వర స్వామి దేవస్థానం సోమవారం గ్రామం నందు మంగళవారం హుండీ లెక్కించగా,ఒక సంవత్సరంది ఒక లక్ష పదివేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు వచ్చినది టికెట్ల ద్వారా రూ. 63,900, కొబ్బరికాయల ద్వారా 1,50,00 రూపాయలు,లడ్డు పులిహోర ద్వారా 85 వేల రూపాయలు, మొత్తం 3, 64,776 రూపాయలు వచ్చినది. హుండీ లెక్కింపునకు మిర్యాలగూడ డివిజన్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు పర్యవేక్షణ అధికారిగా, మరియు చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, ధర్మకర్తలు లోడంగి లక్ష్మయ్య, పెండెం సైదులు, సోమయ్య,బాలామణి,ఆలయ పూజారి



శ్రీనివాస్ శాస్త్రి,నాగు నాయక్, కృష్ణారావు, బిక్షం, వెంకయ్య,సైదులు,నరసయ్య,వెంకటేశ్వర్లు,శీను,వెంకన్న,లక్ష్మయ్య,అజిత్,అజయ్,చందు,కిట్టయ్య,సురేష్,రవి, లింగయ్య,గోపాలకృష్ణ,మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మోటార్ సైకిల్పై కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**నూతనకల్, విశాలభారతి:**

మండల కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పొలాలకి బాట కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను పొలాల డొంక రోడ్డులో మోటార్ సైకిల్ పై రెండు కిలోమీటర్లు వెళ్ళి పరిశీలించారు.మీకు రోజు పని కల్పిస్తున్నారా, డబ్బులు సమయానికి ఇస్తున్నారా, త్రాగ నీరు, నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేస్తున్నారా అని ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.తదుపరి నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులు అయి స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకుంటుండంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా ఒక్కరోజు వివిధ పాత్రదారులుగా వ్యవహరించటం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.

పదవతరగతి విద్యార్థులు సమయపాలన పాటిస్తూ,శ్రద్ధతో చదివి వచ్చే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను కలెక్టర్ ప్రోత్సాహించారు.అనంతరం మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎ పి ఓ శ్రీరాములు,యం ఈ ఓ రాములు, ఉపాధ్యాయులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ ఈఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా మద్దెమడుగు సైదులు ఎంపికపట్ల హర్షం

**గరిడేపల్లి, విశాలభారతి:**



ఎమ్ ఈ ఎఫ్ మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులుగా పొనుగోడు గ్రామానికి చెందిన డాక్టర్ మద్దెమడుగు సైదులు ఎంపిక కావడం పట్లా తెలంగాణ మాదిగ జేఏసీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి అధ్యాపక వృత్తిలో కొనసాగడం గర్వకారణం అన్నారు. ఆయన అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ ముందుకు సాగుతుండన్నారు. డా బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో నడుస్తూ దళిత జాతి ఉద్ధరణకు పాటుపాడుతుండన్నారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**డోర్నకల్, విశాలభారతి:**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాంపురంలో ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షమయ్య తెలిపారు విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించినట్లు తెలిపారు విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనిభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆయన అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల రాంపురం ప్రధానోపాధ్యాయులు శశిధర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలియజేశారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ఎంఈఓ గా అంజలి ప్రధానోపాధ్యాయులుగా రామ్ చరణ్ ఉపాధ్యాయులుగా కమల్ హాసన్, భవిత్, కావ్య, లిఖిత, క్రీస్తు మహిమ ,యజ్ఞిత, పార్థు, నవీన్, బాలు ,సాత్విక్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య, గుర్రం వెంకన్న, ప్రసన్న వాణి, రాజేశ్వరి, క్రాంతి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం

### అందజేసిన మామిళ్ళ జాని యాదవ్



**మునుగోడు, విశాలభారతి:**

మునుగోడు మండల కేంద్రానికి చెందిన నారపాక యల్లమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న మామిళ్ళ జాని యాదవ్ ఆ కుటుంబానికి 5000/ రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ,పందుల శ్రీను, మాజీ వార్డ్ నెంబర్ పందుల నరసింహ,జిట్టగోని సైదులు (పండ్ల బండి), సునీల్ సులేమన్, తదితరులు పాల్గొన్నారు

# పిల్లలమర్రి బ్రహ్మోత్సవాలు జయప్రదం చేయండి

- ఈ నెల 10 నుండి 15 వరకు అంగరంగ వైభవంగా చెన్నకేశవ స్వామి జాతర.
- జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిన ఆలయ కమిటీ





**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి అధ్యయన బ్రహ్మోత్సవాలు ఈ నెల 10వ తేది నుండి 15వ తేది వరకు ఆలయంలో వైభవంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గూకంటి రాజబాబు రెడ్డి తెలిపారు. గత 120 సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతూ ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ ఈ సంవత్సరం జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సూర్యాపేట జిల్లాకు అతి చేరువలో ఉన్న పిల్లలమర్రి నందు కాకతీయుల కాలంలో నిర్మించిన ఆలయాలు ఉన్నాయి.ప్రాచీన శిల్పకళకు వేదికగా పిల్లలమర్రి పేరుగాంచింది.ఇక్కడ ఉన్న ఆలయాలు పురాతన కాలం నాటివి జిల్లాలో ఉత్తర ముఖం కలిగి ప్రాచీన ఆలయంగా ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి గాంచింది అన్నారు.ఇక్కడ స్వామి వారు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా కొలువుదీరి భక్తుల ఇతి బాధలను నివారిస్తున్నారు. వివాహం సంతానం ఆరోగ్యం ఐశ్వర్యం కోసం భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి ముడుపులు కట్టి ప్రదక్షిణాలు చేయటం ఇక్కడ విశేషం.పిల్లలమర్రి చుట్టు పక్కల కాకుండా సదూర ప్రాంతాల నుండి ఆలయానికి భక్తులు వచ్చి వారి మొక్కులు చెల్లించుకుంటారని సూచించారు. ప్రాచీన ఆలయాలకు పిల్లలమర్రి నిగూఢ క్షేత్రం అని భక్తులు వేలాదిగా తరలి వచ్చి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి జాతరను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై రఘు వరన్ ఆచార్యులు, ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల ఆహ్లాదరావు, ఉమ్మెంతల హరిప్రసాద్ ,వైస్ చైర్మన్ మంగపండ్ల మల్లికార్జున్ కమిటీ సభ్యులు కందకట్ల రాంబాబు, బంగారి కృష్ణయ్య, బంగారి సైదమ్మ మల్లయ్య, కుమ్మరికుంట్ల జనయ్య ,గంపల శంకర్,కోనేటి కృష్ణ,చెరుకుపల్లి రాజు, లోడే వేణు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఆటవస్తువులు అందించడం అభినందనీయం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

**సూర్యాపేట,విశాలభారతి:**

పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు అందించడం అభినందనీయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, రాయినిగూడెం మాజీ సర్పంచ్ మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెం లోని మల్లు వెంకట నరసింహారెడ్డి మెమోరియల్ పాఠశాలలో కీర్తిశేషులు మేకన బోయిన సందీప్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, సైదమ్మ ల సహకారంతో ఒక లక్ష 20 వేల రూపాయల ఆట వస్తువులను రిబ్బన్ కట్ చేసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారుని జ్ఞాపకార్థ ఒక లక్ష 20 వేల రూపాయలు విలువ చేసి ఆట వస్తువులను మేకనబోయిన శేఖర్, సైదమ్మ దంపతులు అందజేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరగాని యాకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, వార్డు మాజీ కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని యాదవ్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, విద్యా కమిటీ చైర్మన్ ఎల్గూరి వినోద, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, తదితరులు పాల్గొన్నారు.



# రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పించాలి

- స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలి.
- ఎస్సారెస్పీ ద్వారా చివరి భూములకు సాగునీరు ఇవ్వాలి.
- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు రైతుల నిరసన.

**సూర్యాపేట,విశాలభారతి:**

రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి, ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా ( ఎస్ కే యం ) జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి, మండారి డేవిడ్ కుమార్, షేక్ నజీర్, నల్లడ మాధవరెడ్డి, నారా బోయిన వెంకట యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ( ఎస్ కే యం ) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాత రుణాలను రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించి నూతనకల్, మద్దిరాల, ఆత్మకూరు, చివ్వెంల, మోతే, పెన్ పహాడ్, మునగాల, నడిగూడెం మండలాల రైతాంగాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం ) జిల్లా కన్వీనర్లు వరికుప్పల వెంకన్న, బొడ్డు శంకర్, దండ వెంకటరెడ్డి, మట్టిపల్లి సైదులు, ములకలపల్లి రాములు,పోటు లక్ష్మయ్య,పల్లె వెంకటరెడ్డి, కరీం, కందాల శంకర్ రెడ్డి, మేకల కనకారావు, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, షేక్ సైదా, కొప్పుల రజిత, బెల్లంకొండ సత్యనారాయణ నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, మందడి రామ్ రెడ్డి, వి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వట్టపు సైదులు, ఉదయగిరి, పోలెబోయిన కిరణ్, వల్లపు దాసు సాయికుమార్,మైబెల్లి, పోసనబోయిన హుస్సేన్,బండి రవి, బత్తుల జనార్ధన్,గుండు నగేష్, బో ల్లె వెంకన్న, యానాల సోమయ్య, ఏనుగుల వీరాంజనేయులు, ఉమేష్, ఆసిఫ్, మేరెడ్డి కృష్ణారెడ్డి, సుందరి వీర రాఘవులు,బొడ్డు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**ఆమనగల్లు,విశాలభారతి:**

అమనగల్లు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ సంవత్సరం తొలిరోజు మొత్తం 257 మంది విద్యార్థులకు గాను 246 మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరయ్యారు. తొలిరోజున మొదటి సంవత్సరం విద్యార్థులకు హిందీ, సంస్కృతం సబ్జెక్టులకు పరీక్ష జరిగింది. పరీక్షలను మాధవరావు, అనంతరెడ్డి పర్యవేక్షిస్తున్నారు. కాగా పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ విధించినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. పరిక్షా కేంద్రం పరిధిలో గల జిరాక్స్ కేంద్రాలను కిరాణం దుకాణాలను బంద్ చేయించారు. పరీక్షా కేంద్రం వద్ద ఎస్ఐ వెంకటేష్ తన సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తున్నారు. పరిక్షా కేంద్రం వద్ద చుట్టు పక్కల పరిసారాలలో మొబైల్ ఫోన్ లను అనుమతించడం లేదు. తొలిరోజు విద్యార్థులు ఒక్కరు కూడా ఆలస్యంగా రాలేదు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు పరీక్ష కేంద్రానికి 8 గంటలకే చేరుకున్నారు.ఆయా కేంద్రాల్లో హల్ నెంబర్లతో కూడిన నోటిస్ బోర్డుల వద్ద విద్యార్థులతో కిటకిటలాడింది.

**ఇంటర్ పరీక్షల కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు సమకూర్చాలి**

ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమయ్యే తాగునీటి వసతులను, ఆరోగ్య కేంద్రాలు, ఇతర వసతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆమనగల్లు ఎన్ఎస్యుఐ నాయకులు మహ్మద్ ఫరీద్ కోరారు.ఆయా మండలాల నుండి విద్యార్థులు పరీక్షలు రాయడానికి వస్తారని, విద్యార్థులు నిమిషం ఆలస్యమైనా హాజరయ్యే విధంగాచూడాలని కోరారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఇల్లందకుంట,విశాలభారతి:**

హుజురాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా మల్యాల గ్రామానికి చెందిన అరెల్లి తిరుపతికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయాలేక విఫలమైందని. మల్లి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. నాయకులు, కార్యకర్తలు, ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండి. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల మాజీ ఎం.పీ.పీ పావని వెంకటేష్, మల్యాల గ్రామశాఖ అధ్యక్షులు మ్యాదరి నరేందర్, మాజీ సర్పంచ్ ఉడుత వీరస్వామి,బిఆర్ఎస్ నాయకులు పైడిపల్లి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నో నుండి బ్యాచిలర్ ఆఫ్ నర్సింగ్ డిగ్రీ పట్టా అందుకున్న సాతూరి సుమన్

- స్థానిక ఏ.కె.వి.ఆర్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో ఇంటర్, డిగ్రీ
- మొదటి "మేల్" నర్సింగ్ గా ఎంజీఎం లో సేవలు
- అభినందించిన గ్రామస్తులు

**విశాలభారతి,భీమదేవరపల్లి:**

మండల కేంద్రానికి చెందిన సాతూరి సుమన్ ప్రభుత్వ నర్సింగ్ ఉద్యోగంలో సేవలు అందిస్తూ, ఉన్నత చదువులు చదువుకోవాలనే దృఢ సంకల్పంతో, బాచిలర్ ఆఫ్ డిగ్రీ కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ హైదరాబాద్ నందు ఉన్నత విద్యని అభ్యసించి బుధవారం ఇగ్నో దూరవిద్య ద్వారా టీఎస్పీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం చేతుల మీదుగా డిగ్రీ పట్టాని అందుకున్నారు. భీమదేవరపల్లి గ్రామానికి చెందిన సుమన్ ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసాన్ని భీమదేవరపల్లి హై స్కూల్, ఇంటర్, డిగ్రీ స్థానిక ఏకేవిఆర్ డిగ్రీ కళాశాలలో చదివారు. మొట్టమొదటిసారిగా పురుషుల విభాగంలో "మేల్" నర్సింగ్ గా వరంగల్ ఎంజీఎం లో పనిచేశారు. ప్రస్తుతం పరకాల ప్రభుత్వాసుపత్రిలో సేవలు అందిస్తున్నారు. సుమన్ డిగ్రీ పట్టా పొందడం పట్ల గ్రామస్తులు, ఏకెవిఆర్ కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.





# పాల బిల్లులు చెల్లించాలని రైతులు పాడిపశువులతో నిరసన

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాడి రైతుల నినాదాలు

**ఆమనగల్లు,విశాలభారతి :**

పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు చెల్లించాలని పాడి రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ... పాడి రైతులు ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. పాడి రైతులు చేపట్టిన ముట్టడి కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై పాడి రైతులు, నాయకులు ఆందోళన చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాడి రైతుల నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండున్నర నెలలుగా ప్రభుత్వం పాల బిల్లులు చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో పాడి పశువుల, కుటుంబ పోషణకు రైతులు ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. పశువులకు దాణా, మేత కొనలేని పరిస్థితి నెలకొందని, బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు చెయ్యాల్సిన దాపురిచ్చిందన్నారు. ప్రజా భవన్ ముట్టడికి వెళ్తున్న పాడి రైతులు, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి కడ్తాల్ పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ వీరయ్య, మాజీ ఎంపీటీసీలు గోపాల్, రమేష్ నాయక్, మాజీ సర్పంచులు కృష్ణయ్య యాదవ్, హరిచంద్ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హెచ్ ఆర్ మహేష్ నాయకులు రాజేందర్ యాదవ్, పాండు యాదవ్, నరసింహ, మహేష్,రాములుయాదవ్, రామచంద్రయ్య, రవి, రమేష్, జగన్ యాదవ్, అంజి, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



cinema updates

తెలుగు బుల్లితెర ప్రేక్షకులకు 'పాడుతా తీయగా' కార్యక్రమంను ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. రెండు దశాబ్దాలకు పైగా ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు ఈటీవీలో ఈ పాటల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంతో పాటు స్వరాభిషేకం ఇంకా కొన్ని పాటల కార్యక్రమాలు సైతం ఎస్పీబీ ఈటీవీ కోసం నిర్వహించారు. టాలీవుడ్‌కి పరిచయం అయిన సింగర్స్‌లో అత్యధికులు పాడుతా తీయగా కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉంటారు. అక్కడ గుర్తింపు లభిస్తే సినిమాల్లో పాడే అవకాశం లభిస్తుందనే నమ్మకం ఉండేది. అందుకే పాడుతా తీయగా ప్రతి సీజన్‌లో కంటెస్ట్ చేయడం కోసం ఎంతో మంది సింగర్స్ పోటీ పడేవారు.తెలుగులో ఎన్ని సింగింగ్ కాంపిటీషన్ షోలు వచ్చినా అన్నీ కూడా పాడుతా తీయగా తర్వాతే అనడంలో సందేహం లేదు. కరోనా సమయంలో ఎస్పీ బాలు గారు చనిపోయినప్పటికీ ఆ కార్యక్రమంను కొనసాగుతూనే ఉంది. ఆయన చనిపోయే వరకు ఆ షో కొనసాగింది. ఆయన చనిపోయిన తర్వాత ఆయన కొడుకు ఎస్పీ చరణ్ పాటల కార్యక్రమం పాడుతా తీయగాను కొనసాగిస్తున్నారు. పాతిక ఏళ్లుగా కొనసాగుతున్న ఈ పాడుతా తీయగా కార్యక్రమంలో ఎప్పుడు ఏ ఒక్క సినిమా ను గురించి కానీ, ఏ ఒక్క వ్యక్తిని ప్రమోట్ చేయడం కానీ జరగలేదు. కానీ మొదటి సారి పాడుతా తీయగా కమర్షియల్ టర్న్ తీసుకుంది.బాలు గారు చనిపోయిన తర్వాత కూడా ఎస్పీ చరణ్ షో ను కొనసాగిస్తున్నాడు. షో ను అభిమానించే కొందరు ఇష్టం లేకుండానే షోను చూస్తున్నారు. కొందరు బాలు గారి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం కోసం షో ను చూస్తూ ఉన్నారు. పాతికేళ్లుగా ఎప్పుడూ ఏ సినిమాను ప్రమోట్ చేయని పాడుతా తీయగా షో లో మొదటి సారి ఒక సినిమాను ప్రమోట్ చేయబోతున్నారు. కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన 'దిల్‌రుబా' సినిమా ఈనెల 14న విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్‌లో భాగంగా దిల్‌రుబా చిత్ర యూనిట్ సభ్యులు పాడుతా తీయగా స్టేజ్‌పై సందడి చేశారు. సినిమా విశేషాలను ఆ స్టేజ్‌పై, ఆ షో లో పంచుకున్నారు.



## పాడుతా తీయగాలో కిరణ్

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న విశ్వంభర సినిమా మొదట్లో అభిమానుల్లో అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దర్శకుడు వశిష్ట బింబిసార సినిమాతో సాలీడ్ హిట్ అందుకున్న తరువాత చేస్తున్న సినిమా కావడంతో ఎనౌన్స్ చేసినప్పుడే సినిమాపై హైప్ క్రియేట్ అయ్యింది. అయితే, ఈ సినిమా విడుదలపై అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దీంతో సినిమా అవుట్ పుట్ పై కూడా రకరకాల గాసిప్స్ పుట్టుకొస్తున్నాయి. అసలైతే ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతికి రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ అప్పటికి గేమ్ ఛేంజర్ ఉండడం వల్ల వెనక్కి తగ్గారు. అంతే కాకుండా గ్రాఫిక్స్ విషయంలో అంతగా సంతృప్తి చెందకపోవడం కూడా మరొక రీజన్ అని టాక్ వచ్చింది. దీంతో మే నెలకి వాయిదా వేసారు. ఇప్పుడు మళ్ళీ కొత్త తేదీపై క్లారిటీ లేకపోవడంతో మెగా అభిమానుల్లో ఆందోళన మొదలైంది.ఈ ఆలస్యం వెనుక ఉన్న అసలు కారణం విశ్వంభర విజువల్ ఎఫెక్ట్స్ పనులు అన్నది ఇండస్ట్రీ వర్గాల సమాచారం. టాలీవుడ్ లో ఇప్పటివరకు అనుకున్నట్టు గ్రాఫిక్స్ పనులు ఫినిష్ కాలేదట, దీంతో మరింత సమయం పట్టేలా ఉన్నట్లు టాక్ వస్తోంది. యువీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్, అత్యుత్తమ క్వాలిటీకి ఏమాత్రం తగ్గకుండా ఉండాలని నిర్మాతలు నిర్ణయించుకున్నారు. అందుకే, హాలీవుడ్ స్థాయిలో విజువల్ ఎఫెక్ట్స్ రూపొందించేందుకు ప్రముఖ స్టూడియోల సహాయాన్ని తీసుకుంటున్నారు. అవతార్ చిత్రానికి పని చేసిన టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు కూడా విశ్వంభర కోసం పని చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే నాగ్ అశ్విన్ కూడా ఇన్ పుట్స్ ఇచ్చినట్లు ఆమధ్య రకరకాల కథనాలు వచ్చాయి. దీంతో సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పని మరింత సమయం తీసుకుంటోంది. మెగాస్టార్ చిరంజీవి లీడ్ రోల్ లో కనిపించనుండగా, చిత్రంలోని ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ మిక్స్ కావడం మరో ప్రధాన ఆకర్షణ. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్, టీజర్ లకు మంచి స్పందన వచ్చినా, ఫైనల్ అవుట్‌పుట్ ఎలా ఉండబోతుందనేదానిపై అందరికీ భారీ ఆసక్తి నెలకొంది. ఈ స్థాయిలో భారీ గ్రాఫిక్స్‌తో రూపొందిస్తున్న సినిమా కావడంతో, ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్లు క్వాలిటీని మిస్సవ్వకుండా తీసుకురావాలని టీం చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇకపోతే, సినిమా ఆలస్యమవుతున్నా, నటీనటులు మాత్రం ప్రాజెక్ట్‌పై పూర్తి నమ్మకంతో ఉన్నారు.



## మళ్ళీ సమస్యేంటి?

ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో నటించిన కయదు లోహార్ కు ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ వచ్చింది. సినిమాలో అనుపమ పరమేశ్వరన్ కూడా ఒక హీరోయిన్ కాగా ఆమె కన్నా కయదు యూత్ ఆడియన్స్ కు దగ్గరైంది. ముఖ్యంగా సినిమాలో ఆమె గ్లామర్ లుక్స్, యాక్టింగ్ అంతా నచ్చేసింది. డ్రాగన్ సినిమాతో కయదు లోహార్ సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమా చూసిన తమిళ ఆడియన్స్ ఆమె గురించి ఆహా ఓహో అనేస్తుంటే తెలుగు ఆడియన్స్ కూడా అమ్మడిని తెగ ఫాలో అవుతున్నారు. ఐతే కయదు లోహార్ ఆల్రెడీ తెలుగులో 3 ఏళ్ల క్రితమే ఒక సినిమా చేసింది. శ్రీ విష్ణు చేసిన అల్లూరి సినిమాలో అమ్మడు హీరోయిన్ గా నటించింది. ఐతే ఆ సినిమా పెద్దగా ఆడకపోవడంతో ఆ టైం లో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. కానీ డ్రాగన్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఇప్పుడు అల్లూరి సినిమా క్లిప్స్, సాంగ్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. డ్రాగన్ చూశాక ఆమెను మరింత ట్రెండ్ చేస్తున్నారు. తెలుగు సోషల్ మీడియాలో కయదు లోహార్ ఒక ట్రెండింగ్ టాపిక్ గా మారింది. అమ్మడి గురించి ప్రత్యేకమైన చర్చలు జరుపుతున్నారు. ఇక కయదుకి ఆఫర్లు కూడా వరుస కడుతున్నాయి. ఇప్పటికే అనుదీప్, విశ్వక్ సేన్ కాంబో సినిమా ఛంకీలో అమ్మడు ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. ఈ సినిమాతో పాటు మరో రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది. కయదు కూడా తెలుగు ఆడియన్స్ తనపై చూపిస్తున్న ఈ ప్రేమకు సూపర్ హ్యాపీగా ఉంది. తెలుగులో ఒక్కసారి క్లిక్ అయితే ఆ హీరోయిన్ కి స్టార్ రేంజ్ వచ్చినట్టే లెక్క. తెలుగులో స్టార్ స్టేటస్ వస్తే మిగతా అన్ని భాషల్లో కూడా అదే రేంజ్ ఆఫర్లు వస్తాయి. సో డ్రాగన్ సినిమా వల్ల హీరో ప్రదీప్ రంగనాథన్, డైరెక్టర్ అశ్వత్ మారిముత్తుకి ఎంత పేరు వచ్చిందో హీరోయిన్ గా కయదు లోహార్ కి అంతకుమించి పాపులారిటీ వచ్చింది. తెలుగు సోషల్ మీడియాలో అయితే గత కొద్ది రోజులుగా కయదు స్పెషల్ టాపిక్ గా మారింది. తెలుగులో మళ్లీ రీ ఎంట్రీ ఇస్తుంది కాబట్టి అమ్మడికి ఈసారి లక్ కలిసి వచ్చేలానే ఉంది. తమిళ్ లో కూడా ప్రస్తుతం కయదు ఇదయం మురళి సినిమాలో నటిస్తుంది.



## కయదు వీడియోస్ ట్రెండ్ ...

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంతా రూత్ ప్రభు గత కొంతకాలంగా సినిమాలకంటే కూడా తన పర్సనల్ లైఫ్ లో తీసుకుంటున్న నిర్ణయాలు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. తన సినీ జీవితాన్ని, వ్యక్తిగత జీవితాన్ని ఒక సరైన ట్రాక్ లో ప్లాన్ చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. సినిమాల్లో గ్లామర్, యాక్షన్, ఎమోషన్‌తో అలరించడమే కాకుండా, తన ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ఫిట్‌నెస్, ఆరోగ్యంపై అభిమానులకు అవగాహన కల్పిస్తున్నారు.ఇటీవల ఆమె ప్రారంభించిన హెల్త్ యూట్యూబ్ కార్యక్రమం 'టేక్ 20'కి మంచి స్పందన లభిస్తోంది. తాజాగా, రెండో ఎపిసోడ్‌లో ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ థామస్ లేవీతో ఆమె చర్చించిన ఆరోగ్య రహస్యాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ ఎపిసోడ్‌లో సమంత ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే విషతత్వాల గురించి చర్చించారు. డాక్టర్ లేవీ తన 'Toxins, The Cause of All Diseases' అనే పుస్తకంలోని ముఖ్యమైన విషయాలను వివరిస్తూ, మన రోజువారీ జీవనశైలిలో ఉండే విషతత్వాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వివరించారు. ఆయన చెప్పిన మేరకు, ఆక్సిడేటివ్ స్ట్రెస్ అనేది అనేక వ్యాధులకు మూల కారణం అవుతోంది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి క్యాన్సర్ వరకు అనేక ఆరోగ్య సమస్యలకు ఈ విషతత్వాలు ప్రధాన కారణమని వెల్లడించారు. సమంత ఈ కార్యక్రమం ద్వారా తన అనుభవాలను పంచుకున్నారు. కొంత కాలంగా మయోసిటిస్ అనే ఆటో ఇమ్యూన్ వ్యాధితో పోరాడుతున్న ఆమె, సహజ చికిత్సా విధానాలపై ఆసక్తి పెంచుకుంటున్నారు.వైద్యుల సూచనల మేరకు ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం, రోజువారీ విషతత్వాలను తొలగించుకునే పద్ధతులు పాటించడం వంటి విషయాల గురించి వివరించారు. ముఖ్యంగా, డాక్టర్ లేవీ చెప్పినట్టు విటమిన్ C ఆరోగ్యాన్ని కాపాడటంలో అద్భుతంగా పనిచేస్తుందని, తన అనుభవంలో కూడా ఇది చాలా ఉపయోగపడిందని పేర్కొన్నారు. సమంతా సినిమాల్లో ఎంత జాగ్రత్తలు తీసుకుంటారో, ఆరోగ్య పరంగా కూడా అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆరోగ్యంపై ఆమె పెంచుకున్న అవగాహన ఇప్పుడు మరింత ప్రాముఖ్యత పొందుతోంది. ఇలాంటి ప్రముఖుల ఆరోగ్య కార్యక్రమాలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిమానులు భావిస్తున్నారు.



## ఫ్యాన్స్‌కు మరో బిగ్ అప్‌డేట్

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.